# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 26, నవంబర్ 2024 | 16 పేజీలు


## భాషతో పాటు భావ వ్యక్తీకరణ ముఖ్యం

కలెక్టర్ పమేలా సత్పతి



9లో...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: విద్యార్థులకు భాషతోపాటు భావవ్యక్తీకరణ, విషయం పట్ల అవగాహన చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను టి.ఈ.డి "స్టూడెంట్స్ టాక్" కార్యక్రమానికి పంపేందుకు గాను పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఎంపిక కార్యక్రమంను నిర్వహిస్తున్నారు.



2 లో..

## డిజిటల్ మాధ్యమాలకు బలవుతున్న బాల్యం

### ఫోను, టీవీలతో గంటల తరబడి కాలక్షేపం

### నిద్రాహారాలకూ దూరం

### చుట్టుముడుతున్న ఆరోగ్య సమస్యలు

కొనరావుపేట ప్రభాతవార్త: చదువుకుంటూ, ఆడుకుంటూ హాయిగా కాలం గడపాల్సిన వయసులో చిన్నారులు టీవీలు, సెల్ ఫోన్లకు అతుక్కుపోతున్నారు. వాటిని చూస్తూ నిద్రాహారాలు కూడా మరిచిపోతున్నారు. సెల్ ఫోన్ చేతిలో ఉంటే చాలు. డిజిటల్ మాద్యములకు బానిసై పోతున్నారు చిన్నారులు. గత కొన్ని సంవత్సరాలుగా చిన్నారుల్లో ఈ ధోరణి బాగా ప్రబలుతుంది దేశంలోని చిన్నారులంతా ఎక్కువ శాతం మంది టీవీలు సెల్ ఫోన్లు ఇతర డిజిటల్ మాధ్యమాలను చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు.



2వ పేజీలో...

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

అట్టహసంగా హుజురాబాద్, కమలాపూర్ మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవాలు

## రైతుల సంక్షేమానికే మార్కెట్ కమిటీల నియమకం



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 సంవత్సరాలు అన్ని వర్గాల సంక్షేమాన్ని పక్కనపెట్టి, కొన్ని కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయని, వారి అసమర్ధ పాలనను తట్టుకోలేని ప్రజానీకం, ఇందిరమ్మ రాజ్యం మరోమారు రావాలని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాల ప్రమాణస్వీకారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హజరుకాగా, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ హజరైయ్యారు. అంతకుముందు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, మొదట రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హుజురాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గ చైర్మన్ గూడురి రాజేశ్వరి స్వామిరెడ్డి, వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతిలచే ప్రమాణ స్వీకారం చేయించారు.

## పెద్దపల్లి జిల్లాలో ఏసీబీ వరుస దాడులు

- నిన్న రెవెన్యూ, నేడు ఇరిగేషన్
- వరుస దాడులతో ప్రభుత్వ అధికారుల గుండెల్లో రైళ్ళు
- నడిరోడ్డుపై లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కైన ఎఇ





వివరాలు 8 లో..

పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో ఎసిబి వరుస దాడులు జరుపుతున్నారు. ఏసీబీ దాడులతో అధికారులు బెంచీల కింద చేతులు పెట్టాలంటే భయాందోళనకు గురవుతున్నారు. వరుస దాడుల క్రమంలో లంచం తీసుకోవాలంటే ఎటు నుంచి ఏసీబీ అధికారులు వచ్చి పట్టుకుంటారోనని ప్రభుత్వ అధికారుల గుండెల్లో రైల్లు పరిగెడుతున్నాయి.

## 99శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో 99శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సర్వే ఎన్యూమరేటర్‌లు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయానికి చేరుకొని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కుటుంబ సర్వే నిర్వహించారు.



2 లో..

# రైతుల సంక్షేమానికే.. మార్కెట్ కమిటీల నియామకం





**మొదటి పేజీ తురువాయి..**

అనంతరం 10 మంది పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. కమలాపూర్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, వైస్ చైర్మన్‌గా దేశిని ఐలయ్య గౌడ్‌లచే ప్రమాణ స్వీకరించారు. ఆ తదుపరి హుజురాబాద్, కమలాపూర్‌లలో అశేశంగా తరలివచ్చిన రైతాంగాన్ని ఉద్దేశించి రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి, ఆర్థిక లోటు ఉన్నప్పటికి రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల లోపు రైతు రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. రేషన్ కార్డు, ఆధార్‌కార్డు టెక్నికల్ సమస్యలు ఉన్న 20 శాతం మంది రైతాంగానికి మాఫీ ప్రక్రియ ఆగిపోయిందని, రేపు రానున్న డిసెంబర్ మాసంలో పూర్తి స్థాయిలో రైతులకు రుణమాఫీ జరుగుతుందన్నారు. అంతకుముందే నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వ్యవసాయ కమిటీల పాలకవర్గాల సభ్యులకు మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు. హుజురాబాద్ మార్కెట్ 1992లో ప్రారభించినప్పుడు మార్కెట్ ఆదాయం సంవత్సరానికి 3లక్షల రూపాయల ఉండేదని, ఈరోజు సంవత్సరానికి రెండు కోట్ల రూపాయల ఆదాయానికి ఎదిగిందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రతి అంశాన్ని రాజకీయంగా ఆలోచిస్తే, ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు ఏర్పడుతుందన్నారు. చరిత్రలో రైతుల గురించి, ఏదైన మంచి నిర్ణయం తీసుకున్నారంటే అది కాం గ్రెస్ ప్రభుత్వమే అవుతుందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో కాళేశ్వరం నీళ్లు లేకున్న, ఎల్లంపెల్లి ప్రాజెక్టు నుండి పొదుపుగా నీరు వాడుకుని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రానంత వరి పంటను ఈ సారి తెలంగాణ రైతాంగం సాదించిందన్నారు. రైతుల నుండి ధాన్యం తీసుకున్న రైస్ మిల్లర్లు 20వేల కోట్ల ప్రభుత్వ సొమ్ము వారి దగ్గర ఉండిపోయిందని, ఆ బకాయిలు రాబట్టడానికి మొదట జిరో బ్యాలెన్స్ ఉన్న రైస్ మిల్లర్లకు, సిఎంఆర్ఎఫ్ ధాన్యం పంపడం జరుగుతుందని, బకాయి పడ్డ వారి నుండి దఫాల వారిగా రికవరి చేయడం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. డిఫాల్డర్‌లుగా ఉన్న రైస్‌మిల్లర్లు ఇంక ఎవరైన ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి బకాయిలు చెల్లించాలని మంత్రి పొన్నం సూచించారు.

**సన్న వడ్డకు 500 బోనస్ ఇస్తున్నాం..** రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారంగా ధాన్యం కొనుగోళ్లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని, ఆశించిన దాని కంటే సన్నవడ్లు ఎక్కువ మొత్తంలో వస్తున్నాయని, మాటకు కట్టుబడి సన్న వడ్లు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్ నుండి హుజురాబాద్ వస్తుండగా తాడికల్ వద్ద వడ్ల తూకాలు జరుగుతుండగా, కారు ఆపి రైతుల వద్దకు వెళ్లి వారి సాధక, బాదకాలను అడిగి తెలుసుకోగా, సన్నవడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయల చొప్పున అదనంగా బోనస్ తమ ఖాతాల్లో పడ్డాయని, పలువురు రైతులు స్వయంగా తనకు చూపించినట్లు పొన్నం ప్రభాకర్ అన్నారు. వడ్ల కాంటాలు వేసిన మూడు రోజులలోపే ఎంఎస్‌పి ధర ప్రకారంగా ఖాతాలో డబ్బులు పడుతున్నాయని, మరో రెండు రోజుల్లో బోనస్ పడుతుందని రైతులు తెలపడం సంతోషం అనిపించిందన్నారు. ఆనాడు రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ కావడానికి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని దఫాలు పెట్టిందని మంత్రి సూటిగా ప్రశ్నించారు. ఎవరికైన బోనస్ రాకపోతే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయండి. ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు లక్షల రైతుల రుణమాఫీ చేసామన్నారు. ఏ సాంకేతిక కారణం చేతనైన రుణమాఫీ జరగని రైతలు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని మంత్రి సూచించారు.

**త్వరలో రైతు భరోసా చెల్లిస్తాం..** రాష్ట్ర మంత్రివర్గ సబ్ కమిటీ పరిదిలో జిల్లాలలో కమిటీలు సమలోచనలు చేస్తుందని, రైతు భరోసా కొద్ది రోజుల్లో రైతులకు అందిస్తామని పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజల అభిప్రాయ సేకరణ జరుగుతుందని ఆయన అన్నారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రైతుల పట్ల బిఆర్ఎస్, బిజెపి పార్టీలు మొసలి కన్నీరు కారుస్తూ, తప్పుదారి పట్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, రైతులు గమనించాలని పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర రైతాంగం మంచిని మంచిగాను, చెడును చెడుగాను ప్రజలు గుర్తిస్తారన్నారు. కాళేశ్వరం నీళ్ల పేరు చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వం వరి వేస్తే.. ఉరి అన్న పరిస్థితులను దిగజార్చిందని ఆయన అన్నారు. రైతుకు అండగా నిలిచి, వారిని దనవంతులుగా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు.

**మహారాష్ట్రలో జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందం..** నాడు టిఆర్ఎస్ పార్టీని, బిఆర్ఎస్ పార్టీగా మార్చి, మహారాష్ట్రకు వందల కార్లలో పోయి, నిన్న జరిగిన ఎన్నికలలో కనీసం పోటి కూడా చేయకపోతిరి. కాంగ్రెస్ ఓడిపోయిందని బిఆర్ఎస్ నేతలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ పార్టీ నేతలకు కాంగ్రెస్ ఓడిపోయిందన్న సంతోషమా..? బిజెపి గెలిచింది అన్న సంతోషమా..? మీ అసలు రంగు ప్రజల ముందు బయట పడిందన్నారు. మహారాష్ట్రలో బిజెపి గెలిచిందన్న సంతోషంతో బిఆర్ఎస్ నేతలు కా ంగ్రెస్ ఓడిపోయిందని ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఢిల్లీలో దోస్తి.. గల్లీలో కుస్తి లాగ వ్యవహరిస్తున్నారన్నారు. వారి చీకటి ఒప్పందంతో పార్లమెంట్ ఎన్నికలలో ఒక్క సీటు కూడా గెలవలేకపోయారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవ చేసారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఆర్టిసీ బస్సుల్లో 110 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసారని, అందుకుగాను 3720 కోట్లు ప్రభుత్వం రాష్ట్ర రవాణా శాఖకు చెల్లించడం జరుగుతుందన్నారు. పేదలకు 10లక్షల ఆరోగ్య శ్రీ, రెండువందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసామన్నారు. 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేని అర్హులకు రేషన్ కార్డులు అందించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న కులగణన దేశానికి దిక్సూచిగా మారుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను 11నెలల్లోనే అమలు చేసామని పోన్నం ప్రభాకర్ స్పష్టం చేసారు. తెలంగాణకు తలమానికమైన వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానానికి 76కోట్ల రూపాయల ఖర్చుతో అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఆలయంలో నిత్య అన్నదానం కార్యక్రమం ప్రారంభించబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో రమేష్‌బాబు, ఎడిఎ సునీత, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషం, మాజీ మార్కెట్ చైర్మన్లు తోట రాజేంద్ర ప్రసాద్, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, బొమ్మనపెల్లి అశోక్‌రెడ్డి, కర్ర భగవాన్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, బొంగోని వీరన్న గౌడ్, పేరాల సంపత్‌రావు, బల్సాని రమేష్‌గౌడ్, చరణ్ పటేల్‌లతో పాటు హుజురాబాద్, కమలాపూర్ సభల్లో పలు గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ జెడ్పిటిసిలు, సింగిల్ విండోల అధ్యక్షులు, కాం గ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం లోని ఉల్లంపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున క్రీడా దుస్తులు పంపిణీ చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్య తో పాటు,ఆటలల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకే శారీరక,మానసిక పటుత్వం ఎక్కువని, నచ్చిన ఆటలల్లో రాణించి మన పాఠశాలకు, ఉల్లంపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలాన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొత్త కైలాసం,కొత్త తిరుపతి, సయ్యాద్ షరీఫ్, కానవేని శివకుమార్, కోల జీవన్, జెరిపోతుల ప్రవీణ్, చీముర్తి. మల్లయ్య, రావుల.రవీందర్, పత్తెం తిరుపతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చీమురి విజయలక్ష్మి,,ఇరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాదిఖ్ మసర్రత్ అలి, శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు కాళిదాసు,రాచెల్ ఎలియాస్,కరుణాకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 99శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి



**మొదటి పేజీ తురువాయి..**

సర్వే సిబ్బందికి కలెక్టర్ పూర్తి సహకరిస్తూ వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవంబర్ 24 నాటికి మొత్తం 2లక్షల 46వేల 167 ఇండ్ల సర్వే పూర్తయిందని, గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 64వేల 857 ఇండ్లు (వంద శాతం), పట్టణ ప్రాంతాలలో 81,310 (97.37శాతం) సర్వే పూర్తయిందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పకడ్బందీగా భద్ర పరచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## డిజిటల్ మాధ్యమాలకు బలవుతున్న బాల్యం

**మొదటి పేజీ తురువాయి..**

రెండు నుండి గు గంటల పాటు టీవీలు, ఫోన్లు చూపుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని ఇటీవల జరిపిన అధ్యయనం తెలింది. కరుణ రాకముందు నుండి కంటే కరోనా వచ్చిన తర్వాత చిన్నారులు డిజిటల్ మాధ్యమాలకు బానిసలు అయినట్లు అధ్యాయం వెల్లడించింది. మారుతున్న కాలంతో పాటు ఇంటర్నెట్, ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉండడమే దీనికి కారణం అని అధ్యయనాలు చెబుతున్నాయి. డిజిటల్ మాధ్యమాలకు బానిసలవుతున్న చిన్నారులు.సాంకేతిక పరిజ్ఞానాన్ని విపరీతంగా వాడుతూ దానిపై ఆధారపడడాన్నే స్క్రీన్ అడిక్షన్ అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది ఓ వ్యసనం. స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్లు, కంప్యూటర్లు, టీవీలు దీనికి సాధనాలు. రోజువారీ కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం పడుతున్నప్పటికీ ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం బాగా పెరుగుతోంది. ముఖ్యంగా పని ప్రదేశంలో, విద్యాసంస్థలో వీటి అవసరం ఎక్కువ. సామాజిక సంబంధాలను పెంచుకోవడానికి కూడా వీటి పైనే ఆధారపడుతున్నారు. రెండేండ్లు నిండకముందే.... దేశంలో 52 శాతం మంది చిన్నారులు రోజుకు రెండు గంటలకు పైగా డిజిటల్ మాధ్యమాలకు దాసోహమంటున్నారని ఓ ఆన్లైన్ సర్వే తెలిపింది. ఆందోళన కలిగించే విషయమేమంటే 1518 నెలల వయసున్న పిల్లలలో సైతం 88 శాతం మంది రోజుకు గంటకు పైగా స్క్రీన్ ఆధారిత మీడియాకు అలవాటు పడుతున్నారు. సంవత్సరంన్నర వయసు కూడా రాకముందే ఇలా డిజిటల్ మాధ్యమాలకు అలవాటు పడడం వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా మయోపియా (దూరపు వస్తువులను స్పష్టంగా చూడలేకపోవడం), నిద్రలేమి వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలాంటి పిల్లలలో ఎదుగుదల కూడా ఆలస్యమవుతోంది.ఎన్నో అనర్థాలు..ఇక యువత సంగతి చెప్పనక్కరలేదు. వారిలో 1425 శాతం మంది తమ స్మార్ట్‌ఫోన్లపై మూడు గంటల కంటే ఎక్కువ సమయమే గడుపుతున్నారు. దీంతో వారు శారీరక శ్రమకు దూరమవుతూ మానసిక ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ఆందోళన,నిరాశకు గురవుతున్నారు. ఖిసాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో ఇవాళ పిల్లలకు మునివేళ్లపై ఎంతో సమాచారం అందుబాటులో ఉంటోంది. అయితే విచారకరమైన విషయమేమంటే ఈ సమాచారంలో ఎక్కువ భాగం మన చుట్టూ ఉన్న డిజిటల్ స్క్రీన్లలోనే లభిస్తోందిఖి అని తిరునల్వేలిలోని కావేరీ ఆస్పత్రికి చెందిన పిల్లల నిపుణురాలు డాక్టర్ అన్నే ప్రవీణ గురుశేఖర్ చెప్పారు. ఎక్కువ సేపు తెరను చూస్తూ గడపడం వల్ల కలిగే ప్రభావాన్ని ఆమె వివరిస్తూ ఖితెర ముందు ఎక్కువ సేపు గడిపే చిన్న పిల్లలకు మాటలు రావడం ఆలస్యమవుతుంది. వారిలో జ్ఞాపకశక్తి కూడా తక్కువగా ఉంటుంది. ప్రవర్తనలోనూ మార్పులు వస్తాయి. సామాజిక నైపుణ్యాలు అలవడడంలో జాప్యం జరుగుతుంది. నిరాశ, ఆందోళన అనేవి సహజంగా వచ్చే సమస్యలేఖి అని తెలిపారు. ఏం చేయాలంటే... పిల్లలు ఎక్కువ సమయం డిజిటల్ మాధ్యమాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. చిన్నారులను వేరే వ్యాపకాల వైపు మళ్లిస్తే అనేక సమస్యలు దూరమవుతాయి. ఈ విషయంలో ఏం చేయాలనే విషయంపై ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపీ) కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. వాటి ప్రకారం రెండు సంవత్సరాలలోపు వయసున్న పిల్లలను స్క్రీన్కు దూరం చేయాలి. బంధువులకు అప్పుడప్పుడూ వీడియో కాల్స్ చేసి చూపించవచ్చు. 25 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలు రోజుకు గంటకు మించి ఏ విధమైన తెర వైపు చూడకూడదు. కొంచెం పెద్ద వయసున్న పిల్లలు, యువత ఇతర కార్యకలాపాలతో స్క్రీన్ సమయాన్ని సమన్వయం చేసుకోవాలి. ఇతర కార్యకలాపాలు అంటే ఓ గంట పాటు ఆటలు ఆడాలి. తగినంత సమయం నిద్ర పోవాలి. స్కూల్ వర్క్ చేసుకోవాలి. భోజనానికి, ఇతర హాబీలకు, కుటుంబంతో గడపడానికి సమయాన్ని కేటాయించాలి. భోజనం చేసేటప్పుడు టీవీ, ఫోన్ ఉపయోగించకూడదు. తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రీడలు, కళలు వంటి వాటిపై ఆసక్తి కలిగించాలి. మానవ సంబంధాలు పెంచుకునేలా ప్రోత్సహించాలి. ఫోన్, టీవీ చూస్తుంటే మధ్యలో కొంత విరామం ఇచ్చేలా చూడాలి.

# నిధులు సమకూర్చుకుంటూ.. సంక్షేమ పథకాల అమలు..!

రాయికల్,నవంబర్ ప్రభాతవార్త :



గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 11 నెలలు గడుస్తుందని ఇచ్చిన హామీల అమలుకు నెలనెలా నిధులు సమకూర్చుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాళేశ్వరం, మేడిగడ్డ ఎత్తిపోతల అవసరం లేకుండానే వరద కాలువల నీటితో గత లో కంటే రికార్డు స్థాయిలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాలకు 500 రూపాయల బోనస్ అందిందని దీంతో రైతుకు ఎకరాకు 10వేల లబ్ది చేకూరుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లాలో గత సంవత్సరం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ కాగా ఈ సీజన్లో 1 కోటి 44 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని గతం కంటే రెట్టింపు స్థాయిలో ధాన్యం సేకరణ జరగడం కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అనడానికి నిదర్శనమన్నారు.సన్న రకాల ధాన్యాన్ని బయట విక్రయిస్తే ప్రభుత్వం అందించే 500 బోనస్ వర్తించదని కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ లభిస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 18 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేపట్టిందని సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులకు ప్రభుత్వం రుణమాఫీ అమలుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ తో పాటు,సన్న రకాలకు 500 బోనస్ అందిస్తుందని దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ కానీ,సన్న రకాలకు 500 బోనస్ అందించిన రాష్ట్రం ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి ప్రజలకు అండగా ఉండేందుకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,500 రూపాయలకే సబ్సిడీ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఆలయ చైర్మన్ లు దాసరి గంగాధర్, రాము,నాయకులు ఎద్దండి భూమరెడ్డి,బాపురపు నర్సయ్య,అత్తినేని గంగారెడ్డి,బత్తిని భూమయ్య, చింతలపల్లి గంగారెడ్డి,తలారి రాజేష్, కొమ్ముల ఆది రెడ్డి,షాకీర్,ఏలేటి జలంధర్, ,శ్రీకాంత్, నరసింహారెడ్డి,గుండేటి ఆనందం, అశోక్, రాజ శేఖర్,రమేష్ నాయక్, నాగరాజు, శివ, రాజేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## యువకుల మృతి తో గ్రామంలో విషాదం

**-బాధిత కుటుంబాలను పరామర్శించిన కౌశిక హరి**

పాలకుర్తి ప్రభాతవార్త:





మండలంలోని కుక్కల గూడూరు గ్రామంలో విషాదం నెలకొన్నది. గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు రోడ్డు ప్రమాదానికి గురి కావటం జరిగింది. గ్రామానికి చెందిన నల్లపు అవినాష్, బడుగు సాగర్ కుదిరే సాగర్ లు ఈనెల 22న రాత్రి వెల్గటూర్ కు వెళ్లి తిరిగి గ్రామానికి వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ ను ట్రాక్టర్ డీ కొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నల్లపు అవినాష్ అక్కడికక్కడే మృతి చెందగామిగతా ఇద్దరూ బడుగు సాగర్ కుదిరి సాగర్ ను చికిత్స నిమిత్తం కరీంనగర్ జగిత్యాల ఆసుపత్రులకు తరలించడం జరిగింది. అయితే ఆదివారం బడుగు సాగర్ చికిత్స పొందుతూ మృతి చెందగా ప్రస్తుతం కుదిరే సాగర్ మృత్యుతో పోరాడుతున్నాడు. ముగ్గురు యువకులు రోడ్డు ప్రమాదానికి గురి కావటం వారిలో ఇద్దరు మృతి చెందడంతో రెండు కుటుంబాల్లో విషాదం నెలకొన్నది. సోమవారం టిఆర్ఎస్ నాయకుడు ,కేసోరాం సిమెంట్ కంపెనీ కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక హరి బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్ఐ సన్మానం

పెగడపల్లి ప్రభాతవార్త:



మండలంలోని వైష్ణవి స్కూలు కు చెందిన విద్యార్థులు ఆల్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిమ కనబరిచి మెడల్స్ సాధించిన విద్యార్థులను పెగడపల్లి ఎస్సై సి.హెచ్ రవికిరణ్ సోమవారం సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు సాధించి తమ కుటుంబాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ క్యాస రాజశేఖర్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకోవడం మన అందరి బాధ్యత

**-లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి**

రామగిరి, నవంబర్ ప్రభాతవార్త:



ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మన అందరి బాధ్యత అని కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గుర్రాల అర్జున్ మిత్రులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చికిత్స నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్రాల అర్జున్ కు సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని రామకృష్ణారెడ్డి కోరారు. అర్జున్ మిత్రులు సైతం వీలైనంత అన్ని చందాలు వసులు చేసి అతనికి చికిత్స చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, లయన్ మత్స్యగిరి రాము, లయన్ జబ్బార్ ఖాన్, లయన్ చొప్పరి సంతోష్ కుమార్ తదితరులు

## వ్యక్తి ఆత్మహత్య

కల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన కుమార్ పురుగుల మందు సేవించి ఆత్మహత్య పాల్పడ్డాడు వివరాలు ఇలా ఉన్నాయి కుమార్ గుండె సమస్య ఉండటం తోఅప్పులు తీసుకొచ్చుకుని ఆసుపత్రిలో చూపించుకున్నాడు. చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై ఈనెల 20న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించాడు చుట్టుపక్కల వాళ్ళు విషయం తెలుసుకుని ఆసుపత్రిలో చేరిపించినారు సోమవారం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించాడు మృతునితండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చెన్నామనేని వికాస్

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రంలో మేడిపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్ తమ్ముడు ముంజ జలేంధర్ కుమారుడు సన్నీ అనారోగ్య కారణంగా 21వ తేదిన మరణించాడు.వారి ఆత్మకి శాంతి చేకూరాలని డా.చెన్నమనేని వికాస్ జలేంధర్,శ్రీనివాస్ కుటుంబాలను పరామర్శించారు. ఈ పరామర్శలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ,పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సంటి మహేష్,చందుర్తి మాజీ సర్పంచ్ శ్రీనివాస్,ఓబిసి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణస్వామి,బిజెపి నాయకులు,ఎంపిటిసిలు,సర్పంచ్లు,బిజెపి కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెలను సన్మానించిన కళాకారులు

రామగిరి, నవంబర్ ప్రభాతవార్త:

తెలంగాణ సాంస్కృతిక కళామండలి సారధి డాక్టర్ వెన్నెలను కమాన్పూర్



మండల నాస్తిక్ వెంకన్న బృందం, కళాకారుల బృందం సన్మానించారు. ప్రజా నౌక గద్దర్ కూతురు డాక్టర్ వెన్నెల కు ఇటీవల తెలంగాణ సాంస్కృతిక కళామండలి చైర్మన్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవిని అప్పగించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున కంటోన్మెంట్ అభ్యర్థిగా పోటీ చేసి వెన్నెల ఓడిపోయారు. దీంతో ఆమెను కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసి ఆమెకు సాంస్కృతిక కళామండలి చైర్మన్ పదవిని అప్పగించారు. ఈ కార్యక్రమంలో నల్లారి రామ్మూర్తి, దాసరి రామస్వామి, రవి వర్మ, రొంతల శ్యామ్, రాజు ,భూపెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి పది రోజుల జైలు శిక్ష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి పది రోజుల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ గంప కరుణాకర్ తీర్పునిచ్చారు.ట్రాఫిక్ ఎస్సై మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం విద్యానగర్, జగిత్యాలకు చెందిన నజీర్ ఉస్మాన్ షేక్ అనే వ్యక్తి మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో కేసు నమోదు చేసి సంబంధిత కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి పది రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు.కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఎస్సై సూచించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం ఆర్థికసాయం

బుగ్గారం, నవంబర్ 25 ప్రభాతవార్త:



నవంబర్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామానికి చెందిన చొప్పరి వెంకటేష్ కు ఈ మధ్య కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బలమైన గాయాలై కిడ్నీ తోపాటు కొన్ని అవయవాలు చెడిపోవడంతో హైదరాబాద్ లోని అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు నిరుపేద కుటుంబానికి చెందిన వారి పరిస్థితి తెలుసుకొని నేరెళ్ళ గోవింద్ పల్లె బిజెపి గ్రామశాఖ నాయకులు అందరు కలసి సహాయంగా జమ చేసి 11300 పదమూడు వేయిల రూపాయలు నగదు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు నిరసన

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



ఎస్సీ,ఎస్టీ,బీసీ రాజ్యాధికార సాధన జేఏసీ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలోజిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఈ 5 డిమాండ్ లను ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఈబీసీ పేద ప్రజలకు అందించాలని నిరసన తెలియజేసి జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గరకు బయలు దేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా కన్వీనర్ డి.శివ కో కన్వీనర్ అరుణ్ నేత, జిల్లా సభ్యులు తిరుపతి, ఉపేంద్ర ,గంగారజం, కోటేష్, మండలాల కన్వీనర్లు ,ప్రణీత్ , అజుదీప్, ప్రశాంత్, పోచరాజు, మరియు వివిధ మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల.. ఛలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కథలాపూర్, ప్రభాతవార్త



రాజ్యాంగ విరుద్ధంగా దళితుల మధ్య వర్గీకరణ పేరుతో చిచ్చురేపి రాజకీయంగా లబ్ధిపొం దేందుకు కొన్ని పార్టీలు చూస్తున్నాయని, అలాంటి వారి ఆటలు సాగనివ్వమని, ఎట్టి పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణ జరిగే ప్రసక్తే లేదని మాల మహానాడు శాఖ నాయకులు డిమాండ్ చేశారు. డిసెంబర్ 1న ఆదివారం హైదరా బాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సభకు కథలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల మాలలు అధిక సంఖ్యలో హాజరై మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మండల మాల మహానాడు శాఖ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగం రమేష్, తలారి మోహన్, అంబటి రాధాకృష్ణ, బోడ నాగరాజు, బత్తుల నరేష్, శ్రీధర్, శంకర్, స్వామి, రాములు, రాజేందర్, శ్రీనివాస్, పోచయ్య, లక్ష్మీరాజం, నారాయణ, మోహన్, రాజేందర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# 15పతకాలు సాధించిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే విద్యార్థులు

కోరుట్ల, ప్రభాతవార్త

కాంటినెంటల్ షోటోకన్ కరాటే దూ ఇండియా ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్, సీనియర్ సినీ హీరో రెబెల్ స్టార్ కృష్ణంరాజు మెమోరియల్ కప్ -2024 పోటీలు నవంబర్ 22, 23,24వ తేదిల్లో కరీంనగర్‌లోని బిఆర్.అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో కటా, కుమ్మితే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కోరుట్ల ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు ఏజ్, వెయిట్ కేటాగిరిలో అత్యున్నత ప్రతిభ చూపి 15పతకాలు సాధించారు. కటా, కుమ్మితే దీక్షిత్, నిశాంత్, హర్షిణిలకు బంగారు, చరణ్, శంకర్, బన్‌శిదర్ బంగారు, వెండి పతకాలు, మహర్షి కటా, కుమ్మితే విభాగాల్లో వెండి, హర్షిత్ కటా విభాగంలో వెండి, విశ్వనాథ్ కుమ్మితే విభాగంలో వెండి పతకాలు సాధించారు. ఈ పతకాలను టోర్నమెంట్ ఆర్గనైజర్ శ్రీనివాస్, తెలంగాణ చీఫ్ వసంత్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు.



# కస్తూర్బాగాంధీ పాఠశాలలో వైద్యఆరోగ్య శిబిరం

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ స్కూల్‌లో వైద్యాధికారి డాక్టర్ సింధూజ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. హాస్టల్‌లోని పరిసరాలు, విశ్రాంతి గదులు, టాయిలెట్స్, వంటగది, స్టోర్‌రూంలు తనిఖీ చేశారు. పలు రకాల రుగ్మతలతో బాధపడుతున్న విద్యార్థులకు స్క్రీనింగ్, రక్తపరీక్షలు చేసి 45మంది చికిత్స అందజేశారు. విద్యార్థులంతా వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, పోషకాహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీధర్, ఎఎన్ఎం శిరీష, ఆశా కార్యకర్తలు, ప్రిన్సిపాల్ లావణ్య, పాఠశాల సిబ్బంది సౌమ్య, అనిత, రాధ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

కథలాపూర్, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలని మాల మహానాడు సంఘ నాయకులు కోరారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి శిక్షించాలని కోరుతూ కథలాపూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు విగ్రహాల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, మోహన్, రాధాకృష్ణ, నాగరాజు, నరేష్, శ్రీధర్, శంకర్, స్వామి, రాములు, రాజేందర్, శ్రీనివాస్, పోచయ్య, లక్ష్మీరాజం, నారాయణ, మోహన్, రాజేందర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న గణేష్

కోరుట్ల, ప్రభాతవార్త



డాక్టర్ ఏపీజె అబ్దుల కలాం 93వ జయంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతిని పురస్కరించుకొని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాం లెజెండరీ -2024 అవార్డుల ప్రధాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక, సంఘ సేవకుడు, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్‌కు డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాం లెజెండరీ -2024 అవార్డును అందించి సత్కరించారు. గణేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, స్వచ్ఛంద రక్తదాతలచే రక్తదాన సంధాన కర్తగా నిర్వహించిన పాత్ర స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. సమాజహిత కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆయనకు తమ లాంటి స్వచ్ఛంద సంస్థలు వెన్నుదన్నుగా ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ అధ్యక్షుడు సరోజనమ్మ, సినీ నటుడు నరేష్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల విషయంలో ప్రజలు సహకరించాలి

ధర్మపురి, ప్రభాతవార్త :



శాంతిభద్రత విషయంలో ప్రజలు సహకరించాలని ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ కోరారు. ధర్మపురి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. కొన్ని నెలల నుండి ఎస్సైగా పనిచేసిన మహేష్ ఆదిలాబాద్ విఆర్‌గా బదిలీకాగా, ఉదయ్ కుమార్ ఆదిలాబాద్ నుండి ధర్మపురికి బదిలీపై వచ్చారు.

# నష్టపరిహారం చెక్కు అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గత సంవత్సరం నవంబర్‌లో వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన ఎడ్లకు నష్ట పరిహారం రూ.50 వేల విలువ గల చెక్కును రైతుకు అందజేసిన డిప్యూటీ తహ శీల్దార్ వినోద్ కుమార్, గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన రైతు పూరెల్ల రాజయ్య గత సంవత్సరం నవంబర్‌లో వాగు అవతల వ్యవసాయ పనులు ముగించుకొని సాయంత్రం ఎడ్లను తీసుకొని గ్రామంలోకి వస్తుండగా వాగులో వరద ప్రవాహం అధికంగా రావడంతో ప్రవాహంలో రెండు ఎడ్లు కొట్టుకుపోయాయి. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం మంజూరుకాగా సోమవారం తాహశీల్దార్ కార్యాలయంలో డిటి వినోద్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎరవేణి రమేష్, మాజీ వార్డు సభ్యులు మస్కం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## యోగా ఇన్స్ట్రక్టర్‌గా శ్రీలేఖ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మండలంలోని అయిలాపూర్ గ్రామంలోని ఆయూష్ ఆరోగ్య కేంద్రంలో యోగా ఇన్ స్ట్రక్టర్‌గా కస్తూరి శ్రీలేఖ నియమితులయ్యారు. ఆయుష్ విభాగంగా అధికారులు వినీత, రహ్మత్ అలీ, శ్రీనివాస్‌లు శ్రీలేఖకు అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను సోమవారం అందజేశారు. అయిలాపూర్‌లోని ఆయుష్ ఆరోగ్య కేంద్రంలో యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ కస్తూరి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## పేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పేద వృద్ధులకు వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాచకొండ దేవయ్య ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు రుద్ర శ్రీనివాస్, చింత భూమేశ్వర్, రాస భూమయ్యలు మాట్లాడుతూ వృద్ధులు ధైర్యంగా, ఆరోగ్యంగా ఉండాలని, కుటుంబంలో ఏమైనా సమస్యలుంటే వృద్ధుల సంఘాన్ని ఆశ్రయించాలని కోరారు. వృద్ధుల సంరక్షణ, రక్షణ చట్టాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్న విశ్వనాథం, శికారి గంగాధర్, మహ్మద్ సత్తార్, రాడం అశోక్, సుశీల, ఆనందం, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం

మేడిపల్లి, ప్రభాతవార్త



పశుగణాభివృద్ధి సంస్థ, వెటర్నరీ శాఖ మేడిపల్లి ఆధ్వర్యంలో మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 83వివిధ రకాల పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పశువులకు చూడి పరీక్షలు, ఏళ్ల తరబడి కట్టుకు రాని, కట్టని పశువులకు పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స చేపట్టారు. దూడలకు నట్టాల మందు, ఆరోగ్యంగా లేని పశువులకు వైద్యం నిర్వహించారు. రైతులకు సబ్సిడీపై గడ్డిజొన్న విత్తనాలు పంపిణీ చేశారు. సెక్స్ సార్టెడ్ సెమెన్ పెయ్యదూడలు పుట్టే విధంగా సెమెన్ ఇంజెక్షన్ రూ.250లకు సబ్సిడీపై అందుబాటులో ఉందని వినియోగం చుకోవాలని సూచించారు. రైతులు ఇలాంటి ఉచిత పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు రోజువారీ ఆదాయం వచ్చే విధంగా, ఆరోగ్యకరమైన పాలు, పాల ఉత్పత్తుల కోసం పాడి పశువుల పెంపకంపైన శ్రద్ధ పెట్టాలని, పశుగ్రాసం పెంపకంపై దృష్టి సారించాలని సీనియర్ వెటర్నరీ డాక్టర్ కిరణ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ బద్దం రాజేందర్‌రెడ్డి, సహాయక సిబ్బంది లచ్చయ్య, గోపాలమిత్ర సూపర్‌వైజర్ షాదుల్లా, కిషన్, పాడి రైతులు పాల్గొన్నారు.

# తారకరామారావు నగర్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం టిఆర్‌నగర్ పలు వార్డులలో 25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాల క్రితం ఏర్పడిన టిఆర్‌నగర్ కాలనీ వాసులకు తాగునీరు సమస్య లేకుండా అలాగే 250 మందికి డబుల్‌బెడ్‌రూం ఇండ్ల మంజూరు చేశామని అందులో 120 మందికి ఇళ్ల పట్టాలు రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా జగిత్యాల నియోజకవర్గానికి 29 పల్లె దవాఖానాలు మంజూరు అవడమే కాకుండా మెడికల్ కాలేజి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటుతో జగిత్యాల విద్య,వైద్యానికి హబ్‌గా మారనున్నది అని తెలిపారు.జగిత్యాల పట్టణంలో న్యాక్‌తో మాటు స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తూ స్కిల్ యూనివర్సీటీకి అనుసంధానం చేయడం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్ని కుల మత వర్గ తేడా లేకుండా అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడతామని విమర్శించే నాయకులు ముందు వారి నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం ఎందుకు చేపట్టలేదు చెప్పాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కమీషనర్ చిరంజీవి,కౌన్సిలర్లు చాంద్‌పాషా,దేవేందర్,నాయక్,ఏఈ శరన్, నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి

## పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని పాత పెన్షన్ పథకంను పునరుద్దరణకు పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈనెల 20 నుంచి డిసెంబర్ 26 వరకు కొనసాగనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గౌరవ భృతిగా ప్రతినెల పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్‌పై ఆదాయపు పన్ను రద్దు చేయాలన్నారు. తమ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గత పదేళ్లుగా ప్రధానమంత్రి,కేంద్ర ఆర్థిక మంత్రిలకు పోస్టు కార్డుల ద్వారా వినతులు రాసి పంపిస్తున్నామన్నారు.ఢిల్లీ వెళ్లి జంతర్‌మంతర్ వద్ద ధర్నాలు చేసి కేంద్ర మంత్రులను కలిసి పెన్షనర్లకు ప్రతినెలా ఇచ్చే గౌరవ భృతి పెన్షన్‌పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరామన్నారు. టీ పెన్షనర్స్ జిల్లా శాఖ కార్యదర్శి బొల్లం



విజయ్,కోశాధికారి వేల్మల ప్రకాష్‌రావు,సహాయ అధ్యక్షుడు పిసి హన్మంత్‌రెడ్డి,దిండిగాల విఠల్, పి.అశోక్ రావు,సత్యనారాయణ,ఉప్పుగల్ల మురళీధర్,ఎండి యాకూబ్,కేండ్లే గంగాధర్,సొదరి దుబ్బేశం,పబ్బా శివానందం,రాజ్‌మోహన్,వివిధ మండలాల పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

## -పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

నవదుర్గా పీఠక్షేత్రం ఆలయ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేస్తామని నవదుర్గా సేవా సమితి ట్రస్ట్ సభ్యులు తెలిపారు.సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లి నవదుర్గా పీఠక్షేత్రం వద్ద కృష్ణ శిలలతో ఆలయ నిర్మాణం శతాబ్దాల పాటు మన్నిక ఉండేలా తరతరాలుగా నిలిచిపోయేలా శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక సూచనల మేరకు పీఠక్షేత్ర నిర్మాణం పనులు ప్రారంభించినట్లు నవదుర్గా సేవా సమితి ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు.ఆలయం నిర్మాణంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు అధ్యాత్మికత వెల్లివిరిసే అవకాశం ఉందన్నారు.జగిత్యాల మునిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ మాట్లా డుతూ ఆలయ నిర్మాణానికి స్వచ్ఛందంగా దాతలు



ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.ఆలయ అభివృద్ధిలో దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడానికి తొలి అడుగు పడిందన్నారు.ఆలయ నిర్మాణానికి భక్తులు, దాతలు భాగస్వామ్యం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నవదుర్గా సేవా సమితి ట్రస్ట్ సభ్యులు,భక్తులు తదితరులున్నారు.

# ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన బిసగోని సత్యం

ఎండపల్లి,ప్రభాతవార్త :



ఎండపెల్లి మండలం గుల్లకోట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిసగోని సత్యంగౌడ్,ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సోమవారం రోజున సత్యంను పరామర్శించి,ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.వారి వెంట మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేంధర్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ ధ్యావ మైపాల్‌రెడ్డి,భూసారపు భూమయ్యగౌడ్, తిరుపతిగౌడ్,బిసగోని రాజుగౌడ్,గోనె సంతోష్‌గౌడ్,గోనె పరమేష్‌గౌడ్, గుండా గంగయ్యగౌడ్,గొల్లపల్లి మల్లేశంగౌడ్,మాజీ ఉపసర్పంచ్ భూసారపు రవి,గోని సురేష్,బిసగోని అంజిగౌడ్,కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మేడిపల్లి మండల పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

భీమారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఉమ్మడి మేడిపల్లి మండలంలోని గోవిందారం,కొండాపూర్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఈవో ఎస్వీ రెడ్డి ఆదేశాల మేరకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరంలో గోపాల మిత్రులు పాల్గొన్నారు.పశువైద్య శిబిరంలో దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంకు స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ వెన్నెల శ్రీనివాస్,బద్దం రాజేంధర్‌రెడ్డి,గోపాల మిత్ర సూపర్వైజర్ షాదుల్లా ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సెమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.సుమారు శిబిరంలో గోవిందారం గ్రామంలోని 120 పశువులు,రాగా అందులో 47 ఎదకురాని,43 దూడలకు నట్టల నివారణ మందులు,ఆరు గేదెలకు కృత్రిమ గర్భధారణ,8 గర్భకోష వ్యాధులకు చికిత్సలు జరిపారు.కొండాపూర్ శిబిరంలో 105 పశువులు రాగా అందులో 30 ఎదకు రానివి,40 దూడలకు నట్టల నివారణ మందు,10 గర్భకోశ వ్యాధికి సంబం ధించినవి రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు పుల్లూరి దేవయ్య,బర్ల కిషన్, బి.రవీంధర్, లింగ మూర్తి, బుచ్చయ్యతో పాటు వెటర్నరీ అసిస్టెంట్ లచ్చయ్య, మురళి, పాల్గొన్నారు.



జగిత్యాల వార్త

# జిల్లా గ్రంథాలయ సంస్థ పోటీల్లో బహుమతులు పొందిన గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ ఇటీవల జరిపిన వక్తృత్వ పోటీల్లో ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్లో చదువుతున్న పలువురు విద్యార్థులు పాల్గొని బహుమతులు పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.రామానుజమ్ తెలిపారు.వ్యాసరచన పోటీ(ఆంగ్లం),విభాగంలో ఎండి జవేరియ బేగం రెండవ బహుమతి రంగోలి పోటీల్లో సిహెచ్ కావ్య మొదటి బహుమతి మెహందీ పోటీల్లో మహబీన్ మొదటి బహుమతి సాధించినట్లు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జరిపిన ఈ పోటీల్లో మొత్తం ఆరుగురు విద్యార్థులు వివిధ విభాగాల్లో పాఠశాల నుండి పాల్గొని ప్రశంస పత్రాలు పొందినట్లు వారు వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాద్యాయుడు ఎ.రామానుజన్,ఉపాద్యాయ సంఘ నాయకుడు బోనగిరి దేవయ్య,జయశ్రీ రజాక్ రజిత,శ్రీలత,శ్రీనివాసరెడ్డి, కమలాకర్‌రెడ్డి, కరుణాకర్,కుమార్,రాధిక,జుబేర్,కుతుబుద్దీన్,సత్యనారాయణ,తదితరులు అభినందించారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నెట్ బాల్ ఎంపిక పోటీలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 27 తేదిన నెట్‌బాల్ ఎంపిక పోటీలను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పాఠశాలల అండర్ 14 బాల బాలికల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.ఇందులో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు లక్ష్మీపూర్ ఉన్నత పాఠశాలలో ఎలిజిబులిటీ ఫారంతో రిపోర్ట్ చేయగలరని జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మి రామ్‌నాయక్ తెలిపారు.

# రూరల్ గ్రామాలలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి అనంతరం గ్రామాలకు చెందిన కండ్ల నర్సయ్య మూలాసపు శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించారు.ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్ వెంట నాయకులు సదాశివరావు, శేఖర్,రామ్‌కిషన్,వెంకటేశ్వరరావు,శ్రీనివాస్‌రావు,రవీంధ్రరావు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన మీసేవా కేంద్రాల ఏర్పాటు కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

భీమారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలోని భీమారం మండలంలో నూతన మీ సేవా కేంద్రం ఒకటి ఏర్పాటు కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని భీమారం మండల ఎమ్మార్వో గోలి రవికిరణ్ కుమార్ తెలిపారు.భీమారం మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయు మీసేవా కేంద్రంలకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించుట కొరకు నోటిఫికేషన్ విడుదల చేయనైనదని ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని సంబంధిత విద్యార్హత పత్రాలను జత చేసి పూర్తిచేసిన ధరఖాస్తులను సంబంధిత తహశీల్దార్ వారి కార్యాలయం నందు సమర్పించాలని తెలిపారు.

# మెట్‌పల్లి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణ అభివృద్ధి కి తన వంతుగా శాయశక్తులా కృషి చేస్తానని, రాజకీయ విభేదాలు పక్కన బెట్టి అభివృద్ధి కోసం అందరూ కలిసి ముందుకు రావాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెటుపల్లి మున్సిపల్ సాధారణ సమావేశం చైర్మన్ రానవేణి సుజాత అధ్యక్షతన సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించగా.. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సంజయ్ హాజర య్యారు. ఈ సందర్భంగా సమావేశంలో కౌన్సిల్ ప్రవేశపెట్టిన మొత్తం 13 అంశాల్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో భాగంగా 18 వ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా మాట్లాడుతూ.. పట్టణంలో నాలా లు అన్యాక్రాంతం అవుతున్న పట్టించు కోవడం లేదని, కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాల్ని కాపాడాలని, కబ్జాలకు పాల్పడుతున్న వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పట్టణంలోని వీధి లైట్లు సరిగ్గా వెలగడం లేదని, మిషన్ భగీరథ సమస్యలపై ఎప్పటికప్పుడు అధికారులు స్పందించాలని కౌన్సిలర్లు అంగడి



పురుషోత్తం, ఒజ్జల బుచ్చిరెడ్డి, లంక గంగాధర్ లు కోరారు. ఈ సమావేశం లో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, వైస్ ఛైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, మున్సిపల్ అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని ముస్లిం మైనారిటీ కి సంబంధించిన పలు అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అద్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కోరారు. ఈ మేరకు హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో సోమవారం కలిసి మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేశారు. మెట్‌పల్లి పట్టణంలోని పేద ముస్లిం మైనారిటి షాదిఖానా 2005 కాంగ్రెస్ హయంలో మంజూరు అయినది కానీ ఇంతవరకు అభివృద్ధికి నోచుకోలేదని సగం పని జరిగి అసంపూర్ణంగా ఉన్నదని కాంట్రాక్టర్ కు బిల్లు రాకపోవడంతో నిర్మాణ పనులు జరగడం లేవని ఉర్దూ మీడియం హైస్కూల్ నిర్మాణం మధ్యలో నిలిచి పోయిందని ఉర్దూ మీడియం కు సంబంధించి బిల్లులు పెండింగ్ లో ఉండడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడని. పెండింగ్ బిల్లులను మంజూరు చేసి ముస్లిం మైనార్టీ ప్రజల అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రంలో కోరినట్లు పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కూన రాకేష్, గిరి, మహబూబ్, కాంగ్రెస్ పార్టీ కత్తర్ సెల్ అధ్యక్షుడు కారం మారుతి, గోరుమంతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**-ఎమ్మెల్యే, కోదండరామాలయ అధ్యక్షుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ఆలయాల అభివృద్ధికి సమాజంలోని ప్రజలు, పెద్దలు, దాతలు ముందుకు రావాలని, స్థానిక రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధి జం ొగాలని కోరుట్ల ఎమ్మెల్యే, కోదండ రామాలయం కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. మెటుపల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ ప్రాంతంలో నిర్మితమై ఉన్న శ్రీ కోదండ రామలక్ష్మణ, ఆంజనేయ స్వామి ఆలయాల అభివృద్ధి కమిటీని సోమవారం ఇరిగేషన్ ఈఈ నారాయణరెడ్డి అనుమతులతో ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎమ్మెల్యే సంజయ్, గౌరవ అధ్యక్షుడిగా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ప్రత్యేక ఆహ్వానితులుగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జువ్వాడి నర్సింగరావు లతో పాటు పూర్తి స్థాయి కమిటీ ని నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి కోసం ఎస్సారెస్పీ అధికారులు, పట్టణంలోని పెద్దల తో అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకొని, ప్రజల ఆకాంక్షల మేరకు పునరుద్ధరించు కోవల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆలయం గత కొంతకాలంగా ఎంతోమంది భక్తులకు కోరిన కోరికలకు కొంగుబంగారమై ప్రజలకు ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిలు తోందని, పేరు ప్రతిష్టలకు, రాగద్వేషాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఆలయాలు అందుబాటులో ఉండాలని అభిప్రాయపడ్డారు. అలాంటి ప్రశాంతమైన ఆలయాల ప్రాముఖ్యత నేటి సమాజానికి, భక్తులకు అవసరమని సంజయ్ అన్నారు.

# ప్రభుత్వ కోనుగోలు కేంద్రాలలో విక్రయించి బోనస్ పోందాలి

యామాపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్నఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు సన్నరకం వరి ధాన్యం విక్రయించి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బోనస్ ను పొందాలని మండలంలోని యామాపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. సోమవారం మండలం లోని వేములకుర్తి గ్రామంలో వరిదాన్య కోనుగోలు కేంద్రం ను రైతులు, స్దానిక నాయకుల తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతు రైతులు కోనుగోలు కేంద్రం లో దోడ్డు వడ్ల తో పాటు సన్నవరి దాన్యం సైతం విక్రయించుకోవచ్చునని, ప్రభుత్వం ఇస్తున్న క్వింటాలుకు ధర 2320 తో పాటు భోనస్ రుపాయలు 5 వందలు వారం లో నేరుగా రైతుల ఖాతాలోకి వస్తున్నట్లు చైర్మన్ పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు దేశెట్టి రాజరెడ్డి, పుప్పాల నాగేష్, అంకతి రాజన్న, ఎస్కిల



శ్రీనివాస్, గుజ్జె తిరుపతి, దుంపెట మహేష్, కోటగిరి రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాయికల్ మండల ఎమ్మార్పీఎస్ పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక

రాయికల్, నవంబర్ 25 ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీస్ మండల నిర్మాణ కమిటీ ఇన్చార్జి పోడేటీ సునీల్ మాదిగ ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ మన్య శ్రీ మంద కృష్ణమాదిగ గారి ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి ఉమ్మడిగా జిల్లా సమీక్ష సమావేశంలో తీసుకున్నటువంటి నిర్ణయంలో భాగంగా నూతన మండల కమిటీ ఏర్పాటు చేసి రానున్న రోజుల్లో ఎమ్మార్పీఎస్ ని బలోపేతం చేసి మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి రాయికల్ మండల అధ్యక్షులుగా దొబ్బల వేణు గోపాల్ అధికార ప్రతినిధిగా పాలెపు సురేష్ ఉపాధ్యక్షులుగా నక్క భీమేశ్ ప్రధాన కార్యదర్శిగా బెక్కం వెంకటేష్ ప్రచార కార్యదర్శిలుగా కండ్లపల్లి నరేష్ మరంపల్లి గంగారెడ్డి మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది తదితరులు పాల్గొన్నారు



## మెట్‌పల్లి వార్త



# మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సన్మానించారు. సోమవారం హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆయన నివాసంలో టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు తో కలసి గోవర్ధన్ మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానిం చారు. తనపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకానికి కృషి చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అద్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, నాయకులు కూన రాకేష్, గిరి, మహబూబ్, కాంగ్రెస్ పార్టీ కత్తర్ సెల్ అధ్యక్షుడు కారం మారుతి, గోరుమంతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ భరోసా పరిహారం కై వినతి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలం లోని వేంపేట గ్రామానికి చెందిన మారంపల్లి సుధీర్ ఇటీవల బెహరన్ లో అప్పుల బాధతో ఆత్మహత్య కు పాల్పడగా.. గల్ఫ్ భరోసా కింద పరిహారం కోసం మృతుని భార్య గిరిజ సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్ కు దరఖాస్తు అందచేశారు. తన భర్త గల్ఫ్ లో ఆత్మహత్య చేసుకోవడంతో అనాధగా మారిన తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మృతుని భార్య మారంపల్లి గిరిజ కోరారు. ఆమె సహాయర్థం వెంట వచ్చిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన గల్ఫ్ భరోసా పాలసీ పథకం కింద రూ. 5 లక్షల పరిహారం లభించేలా తహసీల్దార్ కు విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో మారంపెల్లి రమేశ్, రాజశేఖర్ లు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

**జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని జిల్లా ఉప వైద్యాధికారి ఎన్, శ్రీనివాస్ పేర్కొన్నారు. మెటుపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ని తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, మండల వైద్యాధికారి ఎలాల అంజిత్ రెడ్డి లు సోమవారం సందర్శించారు. ఇట్టి వైద్య శిబిరంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. తదనంతరం అనంతరంజిల్లా ఉప వైద్యాధికారి విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత మొదలైన వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగభూషణం, ఏ ఎన్ ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






# అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ అందించాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్**

సిరిసిల్ల, ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణంలో అర్హులై న లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు రానివారికి మొదటి ప్రాధాన్యత ఇందిరమ్మ ఇండ్లు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ డిమాండ్ చేశారు. అర్హులైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూం లు అందిస్తామని చెప్పి డ్రా పెట్టి మోసం చేసింది అప్పుడు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలతో నాటి మంత్రి కేటిఆర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అందరికీ పట్టాలు అందించి ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇస్తామని 44 మందికి పట్టాలు అందించడం జరిగిందన్నారు. మిగిలిన అర్హులైన వారికి ఎన్నికల కోడ్ అమలులో ఉందని పట్టాలను పంపిణీ చేయలేదు అన్నారు. పట్టాలు ఇచ్చారు గానీ స్థలం ఎక్కడో చూపించ లేదన్నారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంవత్సరకాలంగా పట్టాలు ఇచ్చి ఐదు లక్షల ఇస్తామని ప్రకటించి మళ్లీ దరఖాస్తులు తీసుకోవడం జరిగింది న్నారు. గత పది సంవత్సరాలుగా సొంత ఇంటికల నెరవేర్చు కోవడానికి ఆందోళన పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం ఇప్పటికైనా అర్హులైన 850 మందికి మొదటి ప్రాధాన్యత గుర్తించి ,ఇచ్చిన పట్టాల భూమిని చూపించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీగా ఆందోళన పోరాటాలకు సిద్ధంగా ఉన్నాము అన్నారు. అనంతరం ఆర్ డి ఓ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ కార్యదర్శి గణేష్ ,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రవెల్లి నాగరాజు , సురేష్,సబ్బని చంద్రకాంత్ , మొర తిరుపతి , నల్ల బాబు తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం లో 21 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు.



ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని అన్నారు.

# శిశు మరణాల నివారణకు పటిష్ట చర్యలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల బ్యూరో , నవంబర్ 25, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రులలో శిశు మరణాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో 202425 సంవత్సరంలో జిల్లా ఆసుపత్రిలో శిశు మరణాలపై రివ్యూ నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, ఇటీవల జరిగిన శిశు మరణానికి గల కారణాలను కేసుల వారీగా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో వైద్య కళాశాల జనరల్ ఆసుపత్రి ఏర్పాటు చేసుకున్నామని, నూతన వైద్యులను నియమించామని, అవసరమైన ఆధునిక పరికరాలు ప్రభుత్వం సమకూర్చిందని, మన ప్రభుత్వ ఆసుపత్రులలో శిశు మరణాలు నివారించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళల ఏ.ఎన్సీ రిజిస్ట్రేషన్ 100 శాతం చేయాలని, ప్రతి గర్భిణీ స్త్రీ కి తప్పనిసరిగా ఏ.ఎన్.సి చెక్ అప్ చేసు కునేలా క్షేత్రస్థాయిలో ఆశ, ఏం.ఎన్.ఎంలు పనిచేయాలని అన్నారు. గర్భిణి ల సంక్షేమం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, వీటి పట్ల చిన్న అలసత్వం సైతం సహించబోమని నిర్లక్ష్యంగా ఉంటే అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. భవిష్యత్తులో జిల్లాలో శిశు మరణాలను వీలైనంత వరకు తగ్గించాలని, క్రిటికల్ కేసులను ముందస్తుగానే గుర్తించి వారికి ప్రత్యేక చికిత్స అందించాలని, గర్భిణీ స్త్రీలను క్షేత్రస్థాయిలో ఆశ కార్యకర్తలు ఏ.ఎన్.ఎంలు ఫాలో అప్ చేయాలని, రెగ్యులర్ గా మందులు వాడకం పౌష్టికాహారం తీసుకోవడం వంటివి పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ప్రసవానికి దగ్గరగా ఉన్న కేసులను గుర్తించి వారిని ప్రతి రోజూ ఫాలో అప్ చేయాలని, క్రిటికల్ కేసులను వెంటనే ఆసుపత్రికి తరలించాలని, ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించేలా అధికారులు పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వసంతరావు, డి.డబ్ల్యూ.ఓ. లక్ష్మి రాజం, మెడికల్ సుపరింటెండెంట్లు పెంచలయ్య, లక్ష్మి నారాయణ, ప్రోగ్రామ్ అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అద్దె వాహనాలు నడిపేందుకు టెండర్ల ఆహ్వానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఉద్యోగుల, మాజీ ఉద్యోగుల డిపెండెంట్స్ ప్రభావిత గ్రామాల ప్రజలు, ఇతరులు ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3, ఎస్‌డిఎంసి ఆర్జీ 2 ఏరియాలో వాహనాలకై అద్దె ప్రాతిపదికన నడిపేందుకు టెండర్లు ఆహ్వానించడం జరుగుతుందని డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక టన్ను లేదా అంతకన్నా ఎక్కువ ఎండబ్ల్యూడి పికప్ వ్యాన్‌లు, హార్డ్ టాప్ జీపులు మొత్తం 8 వాహనాలు 3 సంవత్సరాల కాలానికి నడిపేందుకు టెండర్ల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ టెండర్ ఫారాల అమ్మకం డిసెంబర్ 2 సాయంత్రం 4గంటల వరకు ఆఖరు తేదని, టెండర్ ఫారాలు సమర్పించేందుకు డిసెంబర్ 3 మధ్యాహ్నం 12గంటల లోగా అందజేయాలని సూచించారు. ఆర్జీ 2 ఏరియా పర్చేజ్ డిపార్ట్‌మెంట్ నుంచి టెండర్ ఫారాలను రూ.500లు చెల్లించి పొందాలని, అర్హత, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని పర్చేజ్ డిపార్ట్‌మెంట్‌ను సంప్రదించాలని సూచించారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణి లో వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖలకు కలిపి మొత్తం 110 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బిల్లులు చెల్లించాలని పంచాయతీ ఎదుట గడ్డి మందుతో గుత్తేదారు బైఠాయింపు

**-బిల్లులు చెల్లించకపోతే ఇక ఆత్మహత్యయేనని ఆందోళన**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రావల్సిన బిల్లులు చెల్లించాలని కోరుతూ గుత్తేదారు సోమవారం గంభీరావుపేట మేజర్ పంచాయతీ కార్యాలయం ఎదుట గడ్డి మందుతో బైఠాయించారు. బిల్లులు చెల్లించకపోతే ఇక ఆత్మహత్యనేనని శరణ్యమని ఆందోళన వ్యక్తంచేశారు. మేజర్ పంచాయతీ కార్యాలయం ఎదుట నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ భవనం, మూత్రశాలలకు సంబంధించిన రూ. 13లక్షల 800 చెల్లించాలని కోరుతూ మండల పరిధిలోని కోళ్లమద్ది గ్రామానికి చెందిన గుత్తేదారు ఏనుగు కేశవరావు ఆందోళనకు దిగారు. నెలలు గడుస్తున్న బిల్లులు చెల్లించపోవడంతో ఇక ఆత్మహత్యయే శరణ్యమని పంచాయతీ కార్యాలయం ఎదుట గడ్డి మందుతో భీష్మించి కూర్చున్నారు. నాల్గు రూంల షాపింగ్ కాంప్లెక్స్ భవనం మరియు మూత్రశాలలు పూర్తయి జనవరి 30న మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగి 11నెలలు కావస్తున్న అందుకు సంబంధించిన బిల్లులు చెల్లించడంలో పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక పాలనాధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారి తీరుపై మండిపడ్డారు. రెండు నెలల క్రితం పంచాయతీ నందు రూ. 15లక్షలు పంచాయతీ నిధులు ఉన్నప్పటికి తనకు బిల్లులు చెల్లించకుండా మండల ప్రత్యేకాధికారి ఒక్కొక్కరి వద్ద రూ. 50వేలు లంచం తీసుకొని ముగ్గురుకి బిల్లులు చెల్లించారని ఆరోపించారు. ప్రత్యేక అధికారి తీరుపై తక్షణం విచారణ జరిపి ఇక్కడి నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ మరియు సీఈఓకు ఫిర్యాదు చేయగా వారు బిల్లులు చెల్లించాలని ఆదేశించినప్పటికి తనకు ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. బిల్లులు చెల్లించే వరకు ఇక్కడి నుండి వెళ్లేదిలేదని చేతిలో గడ్డి మందు పట్టుకుని ఆందోళన వ్యక్తంచేశారు. విషయం తెలుసుకున్న ఎఎస్సై శ్రీనివాస్‌రెడ్డి పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చివరికి కార్యాలయంలో ఉన్న పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ గుత్తెదారుకు చెల్లించాల్సిన బిల్లులకు సంబంధించి రూ.3లక్షల97వేల చెక్కును రాసి ఇవ్వడంతో గుత్తెదారు శాంతించి ఆందోళనను విరమించారు.

## ఉచిత ఉపాధి శిక్షణ పై విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఉపాధి పై సోవ ం వా ం ్ వ ఖ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిమ ఫౌండేషన్ వారి ఉచిత శిక్షణతో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతిమ ఫౌండేషన్ మరియు టాటా స్ట్రైవ్ సమన్వయంతో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత వృత్తి విద్యా శిక్షణతో పాటు నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్టు వివరించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, ఫీల్డ్ ఏసి టెక్నీషియన్, సోలార్ పీవీ ఇన్ స్టాలర్ (బాలులకు ), టైలరింగ్, హోమ్ హెల్త్ హెడ్,(బాలికలకు) ఇలాంటి సదవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తిగల విద్యార్థులు 7013882822 సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్ , ఐక్యూ ఏసీ, కోఆర్డినేటర్ డాక్టర్.వై. ఆంజనే యులు,టీఎస్ కేసి కన్వీనర్ ,శ్రవణ్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ పి. ధర్మపూరి, డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్ కె. వి బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్,కృష్ణ ప్రసాద్,మహేష్,శైలజ, రాములు,మహేష్, జగన్నాథం, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, లక్ష్మీ, లావణ్య,జహంగీర్, నదీముద్దీన్, కవిత లతోపాటు తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఎల్జిఏ వారోత్సవాలను ఘనంగా నిర్వహించండి

## మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్
## డిసెంబర్ 2నుండి 8వరకు వారోత్సవాలకు సన్నద్ధం
## కండి.. జెఎండబ్ల్యూపి నేత వెంకటేష్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** విప్లవోద్యమాలను నిర్మూలించేందుకై, కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న కగార్ విప్లవ ప్రతిఘాతుక ఉద్యమాన్ని తిప్పికొడుదాం.. 24వ పిఎల్జిఏ వార్షికోత్సవాలను డిసెంబర్ 2 నుండి 8వరకు సమిష్టిగా జరుపుకోవడానికి సిద్ధం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్, జెఎండబ్ల్యూపి డివిజన్ కమిటీ కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్‌లు సోమవారం సాయం త్రం విలేకరులకు విడుదల చేసిన రెండు వేరువేరు లేఖల్లో ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఏర్పడి 24 సంవత్సరాలు నిండాయని, ఈ వార్షికోత్సవాల సందర్భంగా డిసెంబర్ 2 నుండి 8వరకు పిఎల్జిఏ వార్షికోత్సవాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, గ్రామీణ, మైదాన, పట్టణ ప్రాంతాలలో విప్లవ ఉత్సాహంతో జరపవల్సిందిగా, రాష్ట్రంలోని ప్రజలకు, పార్టీ శ్రేణులకు, పార్టీ కమిటీలకు రాష్ట్ర కమిటీ, డివిజన్ కమిటీ పిలుపునిచ్చింది. దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవ విజయ సాధన కోసం ప్రజా యుద్ధం కొనసాగిస్తున్న పార్టీ తెలంగాణలో శత్రువు కల్పించిన ప్రతికూల పరిస్థితుల నడుమ, విప్లవోద్యమ ప్రజా పునాదిని బలోపేతం చేయడానికి గత సంవత్సర కాల రాజకీయ, నిర్మాణ కృషిలో భాగమైన పిఎల్జిఏ, పార్టీ కమిటీలకు, శ్రేణులకు, విప్లవ ప్రజానీకానికి, సంఘాలకు, నాయకులకు, కార్యకర్తలకు, ఆర్పిసీలకు, మిలిషీయాలకు అరెస్టులు అయి, భౌతికంగా, మానసికంగా వేధింపులను దిక్కరించి, మొక్కవోని దీక్షతో దుర్భర జైలు జీవితాన్ని అనుభవిస్తున్న విప్లవ కమిటీలకు తెలంగాణ రాష్ట్ర కమిటీ జెఎండబ్ల్యూపి మనస్ఫూర్తిగా తమ వేరు వేరు లేఖలో విప్లవాభివందనాలు తెలియజేసింది. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులు, విప్లవ ఘాతుక సూరజ్‌కుండ్ వ్యూహాత్మక పథకంలో భాగంగా, కగార్ ఆపరేషన్ పేరుతో కొనసాగిస్తున్న శత్రువు దుష్టపథకానికి తలవంచక భీకర యుద్ధాన్ని త్యాగనిరతితో అసమాన ధైర్య సాహసాలతో ప్రతిఘటిస్తూ, పిఎల్జిఏ వార్షికోత్సవంలో దేశ వ్యాప్తంగా 254 మంది వీర గెరిల్లాలు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించినట్లు మావోయిస్టు పార్టీ నేతలు జగన్, వెంకటేష్‌లు తమ లేఖల్లో పేర్కొన్నారు. తెలంగాణ విప్లవోద్యమ కృషిలో కంపెనీ పార్టీ కమిటీ కార్యదర్శి కమాండర్ సాగర్, జిల్లా కమిటీ సభ్యులు లచ్చన్న, మంగు, వర్గీస్, ఏరియా కమిటీ సభ్యులు తులసి, రాము, మణిరాం, సీనియర్ పార్టీ సభ్యులు విజేందర్, వర్గీస్, కోసి, గంగాల్, బుద్ధు, రాజులు 13మంది కామ్రేడ్స్ అమరులయ్యారని, మవోయిస్టు కమిటీ తన లేఖలో వివరించింది. దళిత, ఆదివాసీ మత మైనార్టీ పీడిత ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం దృఢంగా నిలిచి, పోరాడిన కామ్రేడ్ సాయిబాబా 15 అక్టోబర్‌న కన్ను మూసారని, విప్లవోద్యమ కృషిలో తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించిన వీరయోధులకు తెలంగాణ రాష్ట్ర కమిటీ జెఎండబ్ల్యూపి తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నదని మావోయిస్టు నేతలు జగన్, వెంకటేష్‌లు లేఖలో వివరించారు. తెలంగాణలో మావోయిస్టు పార్టీ తాత్కాలికంగా వెనుకంజ వేసి, అనేక ప్రతికూలతను ఎదుర్కొంటుంది. మావోయిస్టు పార్టీ నిర్మూలన కోసం, శత్రువు సెక్యూరిటీ క్యాంపులు ఏర్పాటు చేసుకుని, రోడ్లు, కమ్యూనికేషన్, హ్యూమన్ సాంకేతిక నిఘా వ్యవస్థ వేనవేల శత్రువు పోలీస్ బలగాలు కుంబింగ్ దాడులు విప్లవోద్యమ పురోగమానికి అటంకంగా మారాయని, అయినప్పటికి దృఢ సంకల్పంతో ప్రతికూలతలను అదిగమించి అనేక త్యాగాలు చేస్తూ, మావోయిస్టు పార్టీ పిఎల్జిఏ నిలదొక్కుకుంటుందని, శక్తి మేరకు గెరిల్లా యుద్ధాన్ని కొనసాగిస్తున్నదని వారు పేర్కొన్నారు. మైదాన అటవి ప్రాంతాల్లో ప్రజాస్వామ్యవాద దళారీ, నిరంకుశ, భూస్వామ్య వ్యతిరేక కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టింది. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విరోచిత పోరాటాలవైపు కార్మికులను కదిలించింది. దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం, కాలరాస్తున్న పౌర ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాటాలు చేపట్టింది. జల్ జంగల్, జమీన్ అధికారం, అస్తిత్వం కోసం ఆదివాసీలు చేస్తున్న పోరాటాలకు నాయకత్వం వహించింది. ఈ ప్రజాందోళన నుండి వర్గ పోరాటాన్ని, ప్రజా యుద్ధాన్ని వ్యూహాత్మకంగా ముందుకు తీసుకెళ్దామని మావోయిస్టు పార్టీ తన లేఖలో పిలుపునిచ్చింది. గెరిల్లా యుద్ధం ద్వారానే కగార్ దాడులను తిప్పికొడుతూ పిఎల్జిఏను రక్షించుకుందాం.. నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించి, అంతిమంగా సోషలిజాన్ని కమ్యూనిజాన్ని సాధించే లక్ష్యంతో విప్లవోద్యమాన్ని పూరగమింపజేద్దామంటూ మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్, జెఎండబ్ల్యూపి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్‌లు తమ లేఖల్లో వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలతో పాటు ఏడోవ గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్దరిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్ఎస్ఎస్, బిజెపి లక్ష్యాన్ని పరిపూర్తి చేయడానికి సామ్రాజ్యావాదులతో దళారుల నిరంకుశ పెట్టుబడి దారులైన ఆదానీతో పాటు అనేక పెట్టుబడిదారులతో అనేక ఒప్పందాలు చేసి, వాటిని అమలు చేయడానికి వికారాబాద్ జిల్లా దామగుండంలో వందలాది ఎకరాల భూమిని మూసినది ప్రక్షాళన పేరుతో వందలాది మంది ఇండ్లను కూల్చివేసి వారిని బజారున పడేసారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని లగచెర్ల గ్రామంలో పార్మా కంపెనీకి భూమిని అప్పజెప్పాలని ఒప్పందాలు చేసుకున్నారు. ఇంక అనేక కంపెనీలలో చేసుకున్న ఒప్పందాలలో భాగంగా ప్రజల భూములను లాక్కొని వారిని, నిర్వాసితులను చేయలనే పథకంలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీ, రైతు బంధు పథకం అమలుచేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై సూరజ్‌కుండ్ వ్యూహాత్మ పథకంలో భాగంగా కగార్ అపరేషన్‌లో పేరుతో బార్డర్‌లో చేస్తున్న ప్రతిదాడిలో పాల్గొంటున్నారు. ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి, బట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి అమిత్‌షాలను కలిసి, తెలంగాణలో విప్లవోద్యమం బలపడుతుందని, కొన్ని జిల్లాలను నక్సల్స్ ప్రభావిత జిల్లాలుగా గుర్తించాలని, వారు చేసిన విజ్ఞప్తుల మేరకే పార్టీని రాష్ట్రంలో భూస్థాపితం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని, దీనిని అన్ని వర్గాల ప్రజలు, మేధావివర్గాలు, కార్మిక వర్గాలు ప్రతిఘటించాలని మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్, జెఎండబ్ల్యూపి డివిజన కమిటీ కార్యదర్శి వెంకటేష్ తమ సుదీర్ఘ లేఖలో వివరించారు.


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ
ప్రెస్ ప్రకటన
తేది:25.11.2024

# పెద్దపల్లి జిల్లాలో ఏసీబీ వరుస దాడులు

**మొదటి పేజీ తరువాయి...**

గత కొద్ది రోజుల క్రితం పెద్దపల్లి జిల్లాలోని అంతర్గాం మండల తహశీల్దార్, ఆర్ఐ లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడగా, నేడు నీటి పారుదల శాఖ అధికారి నడి రోడ్డుపై లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు అడ్డంగా బుక్కయ్యాడు. వివరాల్లోకి వెళ్తే... నీటి పారుదల శాఖ (ఎస్ఆర్ఎస్‌పి) అసిస్టెంట్ ఇంజనీర్ (ఎఇ) నర్సింగరావు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు సోమవారం పట్టుబడ్డాడు. ధర్మారం మండలం దొంగతుర్తికి చెందిన శ్రీనివాస్ యాదవ్ అనే వ్యక్తి వద్ద నుంచి 20వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారుల వల పన్ని పట్టుకున్నారు. చేసిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించాలంటే డబ్బు లంచంగా ఇవ్వాలని కాంట్రాక్టర్ శ్రీనివాస్ యాదవ్‌ను ఎఇ నర్సింగ రావు డిమాండ్ చేశారని, దీంతో శ్రీనివాస్ యాదవ్ ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఎసిబి డీఎస్పీ రమణ మూర్తి తన సిబ్బందితో కలిసి కాంట్రాక్టర్ శ్రీనివాస్ యాదవ్ నుంచి ఎఇ నర్సింగ రావు 20వేల రూపాయల లంచం తీసుకుంటుండగా, నడి రోడ్డుపై పట్టుకున్నారు. పట్టుబడ్డ ఎఇ నర్సింగ రావు నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయానికి తీసుకు వెళ్లి విచారించి, రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాధితుడు శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొద్ది నెలల క్రితం ధర్మారం మండలంలో ఒక కాంట్రాక్ట్ వర్క్‌కు సంబంధించిన 90వేల రూపాయల విలువజేసే పనులను తాను చేపట్టి పూర్తి చేశానని, ఆ పనులకు సంబంధించి డబ్బులు చెల్లించాలంటే బిల్లులో నుంచి తనకు కొంత లంచంగా చెల్లిస్తేనే బిల్లు పెడతానని ఎఇ నర్సింగ రావు తనను ఇబ్బందులకు గురి చేశాడని, దీంతో తాను విసుగు చెంది ఎసిబి అధికారులను ఆశ్రయించానని తెలిపాడు.








# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని అన్నారు.

# పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

**జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచులు**




**కమలాపూర్, ప్రభాతవార్త:** కమలాపూర్ మండలంలోని మాజీ సర్పంచులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందజేసారు. తమ పెండింగ్ బిల్లులకు తక్షణమే విడుదల చేయించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ 2019 నుంచి 2023 వరకు గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయడం లేదని, తాము పెట్టిన డబ్బు రాక, ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. తమ సమస్యలపై మాట్లాడాలని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల బిల్లులను తక్షణమే మంజూరు చేసే విధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, శనిగరం మాజీ సర్పంచ్ రంజిత్‌రెడ్డి, నేరేళ్ల మాజీ సర్పంచ్ దొంగల శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# 7ఎల్ఇపిని సందర్శించిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని జిడికె 7ఎల్ఇపి గనిని జిఎం బి.వెంకటయ్య సోమవారం సందర్శించారు. జిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటి సారి గనికి వచ్చిన జిఎం బి.వెంకటయ్య, ఎస్ఓటూజిఎం జిఎం ఎం.రాముడును గని అధికారులు ఘనంగా సన్మానించారు. మూతపడిన గని రక్షణ పరమైన చర్యలను అధికారులను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. గనిలోనికి దిగి పరిశీలించారు. త్వరలో జరుగనున్న జాతీయ రెస్క్యూ పోటీలకు జిడికె 7ఎల్ఇపి గనిలో సింగరేణి జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న జట్టు సభ్యుల రెస్క్యూ సాధనను వారు తిలకరించారు. వారి వెంట ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీలువల్లి గని ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రూ, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, గని మేనేజర్ సురేష్ బాబు, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్ తదితరులున్నారు.



# భాషతో పాటు భావ వ్యక్తీకరణ ముఖ్యం






**మొదటి పేజీ తురువాయి..**

మండల స్థాయిలో ప్రభుత్వ విద్యార్థుల ఎంపిక కార్యక్రమం మంకమ్మ తోటలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో సంభాషించారు. తెలుగుతో పాటు ఆంగ్లభాష కూడా నేర్చుకోవడం చాలా ముఖ్యమన్నారు. భావాలను సంస్కృతిని ప్రపంచం ముందుకు తీసుకువెళ్లేందుకు ఆంగ్లభాష తోడ్పడుతుందని తెలిపారు. టీఈడీకి ఎంపిక కాకపోయినా విద్యార్థులు ఇప్పుడు నేర్చుకున్న విషయాలు వారికి జీవితంలో ఉపయోగపడతాయని తెలిపారు. ఓటమితో నిరాశపడకుండా ప్రయత్నిస్తే విజయం తప్పక సాధిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలిక ఎప్పటికైనా ప్రపంచ వేదికపై ఉపన్యాసం ఇవ్వాలని తన కోరికగా ఆకాంక్షించారు. ప్రపంచ స్థాయిలో విద్యార్థుల ఉపన్యాసానికి వేదికగా ఉన్న టీ.ఈ.డికి ఎంపిక కోసం మొట్టమొదటిసారిగా కరీంనగర్ జిల్లా నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పంపేందుకు ఈ ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, మండల విద్యాధికారి అబ్దుల్ అజీమ్, సర్వ శిక్ష అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.


## పారమిత విద్యార్థుల విహారయాత్ర



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన సుమారు 250 మంది పదవతరగతి విద్యార్థులు 5 రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్టణం విహారయాత్ర కు వెళ్లారు.అందులో భాగంగా విద్యార్థులు కైలాసగిరి,రుషికొండ,ఆర్కే బీచ్, బొర్రా గుహలు,అరకు వ్యాలీ, పద్మపురం గార్డెన్, ట్రైబల్ మ్యూజియం, వెంకటేశ్వర స్వామి దేవాలయం, సింహాచలం, గాలికొండ వ్యూ పాయింట్, కాఫీ తోటలను సందర్శించారు. విద్యార్థులలో ఒత్తిడిని తగ్గించి, మానసికోల్లాసం నింపడానికి ప్రతీ సంవత్సరం విహారయాత్రలకు పంపిస్తామని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు అన్నారు.. దర్శనీయ ప్రదేశాలను సందర్శించడం విద్యార్థులలో నూతనోత్తేజం పెరిగి చదువు పై మరింత ఆసక్తి కనబరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, రమణ, వినోద్ రావు ,హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు,రబీంద్ర పాత్రో, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## ఆర్టిజన్లను తక్షణమే పర్మనెంట్ చేయండి

**ఆర్టిజన్లతో కలిసి ఉద్యమిస్తా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులు 18 ఏళ్లుగా చాలీచాలని వేతనంతో బతుకీడుస్తున్నారని తెలిపారు.సోమవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడంతోపాటు విద్యుత్ సంస్థలో విలీనం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఏదో ఒకరోజు పర్మినెంట్ అవుతామనే ఆశతో చావలేక బతకలేక బతుకీడుస్తున్నామని తెలిపారు.. చాలీచాలని జీతంతో ఓవర్ టైం పనిచేస్తున్నామని చెప్పారు. ఉద్యోగ భద్రత లేక మానసిక క్షోభను అనుభవిస్తున్నామని అన్నారు.. మానవతా ధృకృథంతో ఆలోచించి మీరైనా సీఎం ధ్రుష్టికి తీసుకెళ్లి న్యాయం చేయండ్డిఅని కోరారు...ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఆర్టిజన్ల డిమాండ్ న్యాయమైనదేనన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. అందుకు భిన్నంగా ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసి కొత్త ఫ్యాక్టరీ చట్టం 1946 స్టాండింగ్ సర్వీస్ రూల్స్ ను విద్యుత్ సంస్థ తెరపైకి తెచ్చి ఆర్టిజన్లను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా మార్చడం ఎంతవరకు సమంసజమని ప్రశ్నించారు. స్టాండింగ్ సర్వీస్ రూల్స్ ప్రకారం 8 గంటల డ్యూటీ, వారాంతపు సెలవు ఇవ్వకుండా అదనపు వేతనం చెల్లించకుండా ఓవర్ టైం పనిచేయిస్తూ శ్రమ దోపిడీ చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఆర్టిజన్ల విద్యార్హతల మేరకు రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ఆర్టిజన్లతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## తాడికల్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి


**శంకరపట్నం ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలం తాడికల్ గ్రామంలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు లేవని రైతులు తెలిపారు. వడ్లు కొనుగోలు చేసిన 24 గంటల లోపే ధాన్యం డబ్బులు పడుతున్నాయని రైతులు మంత్రికి వివరించారు. ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్ల కొనుగోలుకి క్వింటాలుకి రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. తనకి బోనస్ డబ్బులు జమ అయ్యాయని రైతులు మంత్రికి చూపించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ప్రతిపక్షాలు మీడియా కావాలని కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద రాజకీయ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు లేవని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి నాయకులు కీసర సంపత్ కీసర వెంకటేష్ సదానందం సహకార సంఘం సీఈవో పోలు వీరస్వామి అసిస్టెంట్ సీఈఓ కొరిమి వేణుమాధవ్ సిబ్బంది మహేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## జపాన్ పర్యటన చేసి వచ్చిన మోడల్ స్కూల్ విద్యార్థిని

**నబా మహమ్మదీని ఘనంగా సత్కరించిన పాఠశాల ప్రిన్సిపాల్**



**శంకరపట్నం ప్రభాతవార్త:** శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నబా మహమ్మదీ అంతర్జాతీయ స్థాయిలో సకురా సైన్స్ ఎక్స్చేంజ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఎంపికై నందుకుగాను జపాన్ దేశానికి వెళ్లే అరుదైన అవకాశాన్ని పొందింది. నవంబర్ 7 నుంచి 19 వరకు జపాన్ లో పర్యటించి వచ్చిన నబా మహమ్మదీ ని ఆదర్శ పాఠశాల విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వి. సరిత గారు మాట్లాడుతూ మన విద్యార్థి జపాన్ దేశం వెళ్లి రావడం శంకరపట్నం మండలానికి కరీంనగర్ జిల్లాకు అలాగే మన పాఠశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ విషయమై మన జిల్లా కలెక్టర్ ఫమేళా సత్పతి గారు కూడా నబా మహమ్మదీ ని అభినందించి సత్కరించారనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ సన్మాన కార్యక్రమం తదనంతరం విద్యార్థి మాట్లాడుతూ జపాన్ దేశంలో తాను దర్శించిన యూనివర్సిటీలు, విద్యా విధానాలు, అభివృద్ధి విధానాలు, జపాన్ ప్రత్యేకతల గురించి పాఠశాల విద్యార్థులు అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులందరూ చప్పట్లు కొట్టి ఎంతో ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగానే జన విజ్ఞాన వేదిక వాళ్ళు 22 నవంబర్ న నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన సహస్ర, చైత్రిక, జ్యోతి, విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ అభినందించి సర్టిఫికెట్స్ అందజేశారు.

## నారాయణ విద్యాసంస్థల జోనల్ స్పోర్ట్స్ మీట్




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో,సోమవారం నిర్వహించిన నారాయణ విద్యా సంస్థల జోనల్ స్పోర్ట్స్ మీట్ ను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ప్రారంభించారు.. జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ శారీరికంగా దృఢత్వం వుంటేనే మానసిక ఆరోగ్యం వుంటుందన్నారు.. ప్రతిఒక్కరు స్పోర్ట్స్ పై దృష్టి సాధించాలని అన్నారు. డిఈఓ జనార్ధన్ రావు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కరీంనగర్ నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా విద్యశాఖాధికారి జనార్ధన్ రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా స్పోర్ట్స్ అధికారి శ్రీనివాస్,నారాయణ జియం గోపాలరెడ్డి ,కరీంనగర్ జోన్ ఎజియం చైతన్య రావు, ఆర్ ఐ సత్యం రావు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల పరామర్శ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అల్గునూర్ కార్పొరేటర్ సల్ల శారద రవీందర్ తల్లీ సల్ల కళావతి, చిల్ల మల్లేశం కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మానకొండూర్ మాజీ జడ్పి టిసి శేఖర్, నాయకులు సల్ల మహేందర్, సిల్ల పర్శరాములు, దేవా సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విహార యాత్రలు విజ్ఞానానికి దోహదం

### జైపూర్ థర్మల్, సోలార్ ప్లాంట్‌ను సందర్శించిన విద్యార్థులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

విహార యాత్రలు విజ్ఞానానికి దోహద పడుతాయనిసింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌బి శ్రీనివాస్ అన్నారు. సింగరేణి పాఠశాలకు చెందిన 2 నుంచి 10వ తరగతి విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ కిరణ్ బాబు సహకారంతో సింగరేణి కాలరీస్ ఎడ్యూకేషనల్ సెక్రటరీ బిజి శ్రీనివాస్ ప్రోత్సాహంతో జైపూర్ థర్మల్, సోలార్ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో విహార యాత్రలు, పిక్నిక్‌లకు వెళ్లడం, పలు ప్రాజెక్టుల సందర్శనతో వారిలో సత్ప్రవర్తన, మంచి నడవడికు



దోహద పడుతుందని, తెలుసుకోవాలనే ఆసక్తి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌బి శ్రీనివాస్, ఉపాధ్యాయులు స్వర్ణలత, రాధిక, శ్రీలత, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.




# వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని భీమ్‌రాజ్‌పల్లి గ్రామంలో శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు.వేద విద్య సామ్రాట్,బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యులు మంత్రోచ్చరణ మద్య దంపతులచే సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు చేయించారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్



జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి,శ్రీఅభయాంజనేయ స్వామి,ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మెన కుమార్, వెంకటేశం ,జ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

### పలువురుపై చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నా భోజన పథకం అమలు మరియు ఆహార పదార్థాల నాణ్యత పై సోమవారం తనిఖీ నిర్వహించి నారు. ఇట్టి తనిఖీల్లో భాగంగా జెడ్ పి హెచ్ ఎస్ చెప్పాను కొడిమియాల మండలం నందు ప్రభుత్వం నిర్దేశంలో క్రమం మధ్యాహ్నా భోజనం అమలు జరగడం లేదని పాఠశాలలో పూడి ఇన్చార్జిగా ఉన్న శ్రీ వి వెంకటరమణ రావు ఎస్ఏ ఫిజికల్ సైన్స్ గారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు, మరియు ఎం వెంకటస్వామి హెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ చెప్పాలా గ్రామము కొడిమ్యాల మండలం గారు పాఠశాల ఇన్చార్జిగా ఉందని వారికి ఎక్స్ప్లనేషన్ మెమో జారీ చేయడం జరిగినది మరియు తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ పెద్దాపూర్ మెట్పల్లి మండలం నందు విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థములలో నాణ్యత లేనందున అక్కడ పొడి ఇన్చార్జిగా ఉన్న సిహెచ్ కిషోర్ టిజిటి హిందీ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ గారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు మరియు సంబంధిత ప్రిన్సిపాల్ గారికి ఎక్స్ప్లనేషన్ మెమో జారీ చేయడం జరిగినది మరియు ఎంపీపీ ఎస్ చెప్యాల గ్రామము కొడిమెల మండలం నందు మధ్యాహ్నా భోజనం నాణ్యత సరిగా లేనందున ఇన్చార్జిగా ఉన్న ఎం ప్రవీణ్ కుమార్ ఎస్జిటి ఎంపీపీ ఎస్ చెప్పాను గ్రామము కొడిమెల మండలం గారిని ఎక్స్ప్లనేషన్ మేము జారీ చేయడం జరిగినది. ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ గారు మధ్యాహ్నా భోజనం మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో వడ్డించే ఆహార పదార్థములపై నాణ్యత లోపం గుర్తించిన సంబంధిత అధికారులపై తగు చర్య తీసుకోవడం జరుగునని తెలిపినారు

# బ్యాంకింగ్ రంగంలో దూసుకెళ్తున్న ది గాయత్రి

### కో ఆపరేటివ్ సహకార అర్బన్ బ్యాంకు

### మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో 50వ శాఖ ప్రారంభం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలో ప్రారంభించిన గాయత్రి బ్యాంక్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి చేయూతనందిస్తూ మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యొక్క 50వ శాఖను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రారంభించారు.సోమవారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బి.సంజీవ రెడ్డి జిల్లా సహకార అధికారి కె.తిరుపతి జిల్లా లీడ్ మేనేజర్ పాల్గొని బ్యాంకు యొక్క వివిధ విభాగాలను ప్రారంభించారు.అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి కుమార్ దీపక్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ప్రారంభించబడిన గాయత్రి బ్యాంకు తనదైన శైలిలో కృషి చేస్తూ నేడు మల్టీస్టేట్ బ్యాంక్ రూపాయలు 2939.45 కోట్ల వ్యాపారాన్ని సాధించి 50 బ్రాంచీలతో తెలంగాణలోని కో ఆపరేటివ్ బ్యాంకులలో అతిపెద్ద బ్యాంకుగా అవతరించి కో ఆపరేటివ్ వ్యవస్థలో అగ్రగామిగా పనిచేస్తుందని అన్నారు.24 సంవత్సరాల కాలంలోనే తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 50 బ్రాంచీలతో 7 లక్షల 39 వేల మంది వినియోగదారులను కలిగి బ్యాంకు అన్ని విధాలుగా మంచి అభివృద్ధిని సాధించిందని అన్నారు.అనంతరం కె.తిరుపతి జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి మాట్లాడుతూ బ్యాంకు మొబైల్ బ్యాంకింగ్ ఎఇపిఎస్ యుపిఐ ఎటియం సర్వీసులు ఆర్‌టిజిఎస్ వంటి టెక్నాలజీకల్ సేవలతో పాటుగా నిరక్షరాస్యులకు సహాయకరంగా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం ఉదయం 10 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు పనిచేయడం ఖాతాదారులకు అవసరమైన ఫోటో జిరాక్స్‌ను బ్యాంకు యందే ఉచితంగా అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.బ్యాంకు ముఖ్య కార్య నిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకు ముఖ్య ఉద్దేశ్యం సామాన్య మధ్య తరగతి వర్తక వాణిజ్య వర్గాల ప్రజలకు కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా సేవలందించడమేనని ఆన్‌లైన్ సేవలతో పాటు అధునాతన డిజిటల్‌సేవలను అందిస్తున్నామని, గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా 1 లక్ష రూపాయల ప్రమాదభీమా సౌకర్యాన్ని అందిస్తున్నామని వర్తక వ్యాపార ఉద్యోగులకు కావాల్సిన అన్ని రకాల బ్యాంకింగ్ సేవలను సత్వరంగా అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ సమావేశంలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాదారులైన పొట్ట గట్టయ్య యొక్క కుటుంబ సభ్యులకు 1 లక్ష రూపాయల చెక్కును మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు పాలకవర్గ సభ్యులైన ముత్యాల లక్ష్మణ్‌రెడ్డి,బ్యాంకు రీజనల్ మేనేజర్ బింగి తిరుపతి,ఎమ్.సౌజన్య,ఎం.రాజిరెడ్డి,ఎ.సత్యం,వై.అశోక్,కె.శ్రీనాథ్,బి.విజయ్,జి.గంగాధర్,వి.మాధవి,ఆర్.సతీష్,ఎస్.రవికుమార్,ఇతర సభ్యులు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



# సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెలను

### కలిసి శుభాకాంక్షలు తెలిపిన సతీష్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ సాంస్కృతిక సారథి నూతన చైర్ పర్సన్ గా నియమితులైన గుమ్మడి వెన్నెల (గద్దర్ కూతురు) సోమవారం హైదరాబాద్ లోని సాంస్కృతిక సారథి భవన్ లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన ఉద్యమ కళాకారుడు మల్యాల సతీష్ కుమార్ కార్యక్రమానికి వెళ్లి చైర్ పర్సన్ వెన్నెల కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగం, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న కళాకారులు ఆనాడు ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన నిరుద్యోగ, నిరు పేద కళాకారులు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా వారిని ప్రభుత్వం ఆదుకొని వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని, అందుకు నూతన చైర్ పర్సన్ కూడా కృషి చేయాలని కోరారు. అలాగే త్వరలో మళ్లీ జగిత్యాల జిల్లాకు చెందిన కలాకారులతో చైర్ పర్సన్ ను కలుస్తామని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.



# ఏం సాధించారని ప్రజా పాలన ఉత్సవాలు

### . మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్...

మానకొండూర్,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఏం సాధించారని ప్రజా పాలన ఉత్సవాలు జరుపుకుంటున్నారని ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడు తూ.. ఈనెల 29న కరీంనగర్ లో జరిగే కెసిఆర్ కృతజ్ఞత సభ దీక్ష దివాసను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి కేటీఆర్ హాజరవుతారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమానికి ఊపిరి పోసిన నేత కెసిఆర్ అని కొనియాడారు. దేశం కోసం మహాత్మా గాంధీ చేసిన సత్యాగ్రహ దీక్ష ఎంత గొప్పదో.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేసిన దీక్ష అంతే గొప్పదన్నారు. రాష్ట్రంలో ప్రతి పల్లెలో బిఆర్ఎస్ పాలన చేసిన పదేళ్ల అభివృద్ధి కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి, 365 రోజులు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన కాంగ్రెస్ నేతలు బే షరతుగా చెంపలు వేసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉద్యమిస్తుందన్నారు. మంగళవారం కరీంనగర్ లోని పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించే దీక్ష దివాస్ సన్నాహ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, సిరిసిల్ల జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల నాయకులు దేవ సతీష్ రెడ్డి, శాతరాజు యాదగిరి, పురం అనిల్, దండ బోయిన శేఖర్, బొల్లం శ్రీను, పిండి సందీప్, అంజయ్య, రఘు, రమేష్, ఉన్నారు.



## అధికార పార్టీ నాయకుల చేతకానితనం వల్లనే కార్మికులకు బోనస్ అందడం లేదు

**మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్**

పాలకుర్తి ప్రభాత వార్త.

అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతకానితనం వల్లనే కేశవరం సిమెంట్ కార్మికులకు న్యాయంగా రావలసిన బోనస్ రావటం లేదని మాజీ శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్ ఆరోపించారు. సోమవారం ఆయన ఒక పత్రిక ప్రకటనను విడుదల చేస్తూ యూనియన్ అధ్యక్షుడు కార్మికుల దృష్టిని మరల్చడానికి రిలే నిరాహార దీక్షలతో నాటకాలాడడం తోపాటు స్థానిక శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతకానితనం వల్లనే బోనస్ అందడంలో జాప్యం జరుగు తుందని కోరు కంటి చందర్ దుయ్య బట్టారు. కాంట్రాక్టుల కోసం నాయ కులు యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. తమ హయాంలో కార్మికులకు మెరుగైన బోనస్ ఇప్పించామని పేర్కొన్నారు. యాజమాన్యం తక్షణం తమ వైఖరిని మార్చుకొని కార్మికులకు రావలసిన న్యాయమైన బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కూడా ఈ విషయంలో స్పందించి కార్మికుల పక్షాన పోరాడాలని ఆయన అన్నారు. కార్మికులకు న్యాయం జరగని పక్షంలో తాము ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని దానికి బాధ్యత అధికార పార్టీ వహించాల్సి ఉంటుందని కోరు కంటి చందర్ పేర్కొన్నారు.



## కంపెనీల ప్రతినిధులతో జిఎం క్వాలిటీ సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి గనులలో ఎక్స్‌ప్లోజివ్ మ్యాన్ ప్రాక్టర్, డిటోనేటర్స్ సరఫరా చేసే కంపెనీలు ప్రీమియర్, సోలార్, ఐఆర్‌పిసి, డెల్ టెక్, స్ట్రానెక్స్, ఐడియల్ విష్ణు తదితర కంపెనీల ప్రతినిధులతో రామగుండం రీజియన్ జిఎం క్వాలిటీ బైద్య సోమవారం సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వివిధకంపెనీల ద్వారా ఎక్స్‌ప్లోజివ్ మ్యాన్ ప్రాక్టర్ డిటోనేటర్స్ తదితర సామగ్రి సింగరేణి ఓపెన్‌కాస్ట్, అండర్ గ్రౌండ్ గనులకు సరఫరా చేయడం జరుగుతుందని, వీటిని లా అండ్ ఆర్డర్ కొరకు నిషేధించి ముందు వీటి స్థానంలో ఎలక్ట్రానిక్స్ డిటోనేటర్స్‌గా ఏర్పాటు చేసేందుకు పూర్తి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఉపరితల గనులలో ఈ మధ్యనే ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. భూగర్భ గనులలో కూడా మార్చి తరువాత డిజిఎంఎస్ అనుమతి రాగానే ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు.



## నేడు జరిగే దేశవ్యాప్త నిరసనలో పాల్గొనండి



సుల్తానాబాద్ ప్రభాతవార్త:

నేడు మంగళవారం దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూసీ కార్యదర్శి ముత్యం రావు పిలుపునిచ్చారు. కరపత్రాల పోస్టర్లు పట్టణములో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలకు ప్రతిఘటనగా దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ మరియు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయని, అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

పెద్దపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ ,ఎస్సీ, ఎస్టీ ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు వినతిపత్రం సమర్పించారు. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను, నాణ్యమైన ఉచిత వైద్యాన్ని , ప్రజలందరికీ ఉపాధి, అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం ఉన్న ఎకరం భూమిని, అర్హులైన వారందరికీ 200 వందల గజాలు నాలుగు గదులు ఇల్లు నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనకం గణేష్, అవునూరి సతీష్ , ఏదుల్ల శంకరయ్య, ఎండి అష్రఫ్, క్యాదసి రమేష్ ,ఆరేపల్లి అమర్, మాతంగి రేవంత్, శనిగారపు రాము, దిలీప్ కుమార్, రామ్ దర్శన్, ముకేష్ , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## మేదరి సంఘం కార్పొరేషన్ అధ్యక్షునిగా రెడ్డి భాస్కర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



మేదరి సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షునిగా రెడ్డి భాస్కర్ ఎన్నికయ్యారు. స్థానిక మేదరిబస్తీలో ఆదివారం సంఘం కార్పొరేషన్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. రెడ్డి భాస్కర్, పిల్లి వెంకటేశ్వర్లు, ఏకుల రాజు అధ్యక్ష పదవికి పోటీ పడ్డారు. రెడ్డి భాస్కర్‌కు 40 ఓట్లు, పిల్లి వెంకటేశ్వర్లుకు 24ఓట్లు, ఏకుల పైడి రాజుకు 6 ఓట్లు వచ్చాయి. దీంతో రెడ్డి భాస్కర్ 17 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు ఎన్నికల కన్వీనర్ పందిళ్ల రామయ్య తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా గైని రాజనర్సు ను, కోశాధికారిగా బొమ్మిడి రాజనర్సు ను, ఉపాధ్యక్షునిగా పందిళ్ల సంతోష్‌ను ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన గెలుపునకు సహకరించిన మేదరి కుల బాంధవులకు అధ్యక్షుడు రెడ్డి భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

### జిల్లా కబడ్డీ అసోసియేషన్

## నూతన కార్యవర్గం

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్నీ సోమవారం అయ్యప్ప దేవాలయంలో ఎన్నుకున్నారు. కబడ్డీ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా చైర్మన్ గా పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు, అధ్యక్షులుగా ధర్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తోటశంకర్ , వైస్ ప్రెసిడెంట్ గా భూషణవేణి రమేష్ గౌడ్ , చేటి శ్రీనివాస్ కార్యదర్శిగా కరుణాకర్ , జాయింట్ సెక్రటరీ గా షఫీ, సలహాదారుడి గా క్రిష్టయ్య ల ను ఎన్నుకున్నారు. ఎలక్షన్స్ అబ్జర్వర్ గా కరీంనగర్ జిల్లా సెక్రటరీ మల్లేశం గౌడ్ , ఎలక్షన్స్ ఆఫీసర్ లుగా తిరుపతిరావు, సంపత్ రావు ల సమక్షంలో ఎన్నికలు జరిగాయి.

# పెద్దపల్లి వార్త



## సింగరేణి కార్మికుల పక్షాన ఎల్లప్పుడూ ఐఎన్‌టియుసి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల పక్షాన ఎల్లప్పుడూ ఐఎన్‌టియుసి ఉంటుందని యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి అన్నారు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5లో యూనియన్ ఫిట్ సెక్రటరీ ఆంజనేయులు ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం అధ్యక్షతన యూనియన్ గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై యాజమాన్యంకు ఐఎన్‌టియుసి తనదైన పద్ధతిలో వివరించిందని, కార్మికులపై వేధింపులను మానుకొని, సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఐఎన్‌టియుసి కార్మికుల పక్షాన ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు గంద్ర దామోదర్ రావు, గద్దం కృష్ణ, జనగామ శ్రీనివాస్ గౌడ్, కైలాస కోటి శ్రీనివాస్, పోతరవేన సమ్మయ్య, మండ రమేష్, కందికట్ల సమ్మయ్య, కోర శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారి కష్టతరంగా జీవితాన్ని వెళ్లదీస్తున్న లింగాపూర్ గ్రామానికి చెందిన ధర్మారపు శివానీ, శిల్పానికి విహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి తన తల్లిదండ్రులు వ్యాళ్ల అనసూర్య రాంరెడ్డి ద్వారా 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. వారు ప్రైవేట్ ఉద్యోగానికి ఎంపిక కాగా, వారి శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగంలో చేరేందుకు మూడు నెలల సమయం పడుతున్న నేపథ్యంలో ప్రైవేట్ వసతి గృహంలో ఉంటూ శిక్షణ తీసుకునేందుకు అయ్యే ఖర్చులను దాతలు అందించాలని కోరగా, స్థానికుడు నిమ్మరాజుల రవి ద్వారా సమాచారం తెలుసుకున్న విహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాసర్ల మల్లేష్, గంగారపు వెంకటేష్, కాసర్ల రవి తదితరులున్నారు.

## సిపిఎం జిల్లా కార్యదర్శిగా యాకయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిపిఎం జిల్లా కార్యదర్శిగా వై. యాకయ్యను ఎన్నుకున్నారు. సిపిఎం జిల్లా మూడవ సభలు ఈ నెల 23, 24న ఎన్టీపీసీ జ్యోతినగర్‌లోని శ్రీ లక్ష్మి కేశవ పంక్షన్ హాల్‌లో గల సీతారాం ఏచూరి ప్రాంగణంలో జరిగాయి. మూడు సంవత్సరాలుగా జిల్లాలో చేసిన ఉద్యమాలు, పోరాటాలను మహాసభలో సమీక్షించి, రాబోయే మూడు సంవత్సరాలకు భవిష్యత్ కార్యా చరణను రూపొందించారు. ముఖ్య అతిథులుగా మహాస భల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు టి.జ్యోతి, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పాల్గొన్నారు. ఈ మహాసభల్లో 5గురితో కూడిన పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం, 15 మందితో కూడిన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శిగా వై.యాకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎరవెల్లి ముత్యం రావు, ఎ.మహేశ్వరి, వేల్పుల కుమారస్వామి, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులుగా జ్యోతి, గణేష్, కొమురయ్య, మెండే శ్రీనివాస్, సారయ్య, నాంసాని శంకర్, సీపల్లి రవీందర్, కల్లెపల్లి అశోక్, సిహెచ్.శైలజ, ఎన్.బిక్షపతిలను ఎన్నుకున్నారు.

చొప్పదండి వార్త




# ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవలు అభినందనీయం

..ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణానికి చెందిన ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొనియాడారు. చొప్పదండి పట్టణ కేంద్రంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ద్వారా చొప్పదండి మున్సిపాలిటీకి 10 లక్షల విలువైన వైకుంఠ రథం ను అందజేశారు. కార్యక్రమానికి హాజరైన మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి పట్టణానికి చెందిన ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవలు అభినంద నీయమని రూ. పది లక్షల విలువైన వైకుంఠ రథమును మున్సిపల్‌కు అందజేయడం గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్ కొట్టే అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి




,పట్టణఅధ్యక్షుడు నిజానపురం చందు ,నాయకులు పురం రాజేశం మునిగాల సుధాకర్, మావురం రాములు, దండె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక పరివర్తన

..ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**చొప్పదండి ప్రభాతవార్త** ఆధ్యాత్మిక చింతనతో విద్యార్థులలో మానసిక పరివర్తన కలుగుతుందని ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ట్రస్మా రాష్ట్ర నాయకులు నందిని ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ యాదగిరి శేఖర్ రావు అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో నందిని ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఆయన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయనతోపాటు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు మాట్లాడారు. ప్రతి విద్యార్థి మనసును విద్యపై కేంద్రీకరిస్తే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు విద్యార్థులకు ఆశీర్వచనాలను అందజేసి దీవించారు. అనంతరం యాదగిరి శేఖర్ రావు అమ్మవారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ కోశాధికారి కునమల్ల దేవానంద్ ఉపాధ్యక్షులు తమ్మిడి కనకరాజు కరస్పాండెంట్లు నాగోతు వినోద్ కుమార్ కడారి రవికుమార్ నాగరాజు వడ్నాల స్వప్న మేడిశం భయ్యా కుర్మాచలం రత్నాకర్ ట్రస్మా నాయకులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఆనంద గిరి సుందరదార్మ శాస్త్రా ఆలయంలో మహా పాడిపూజ

*గంగాధర.. ప్రభాతవార్త..*



కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మధురనగర్ ఆనందగిరి సుందరధర్మ శాస్త్రా అయ్యప్ప ఆలయంలో సోమవారం రోజున కార్తీకమాసం ఉత్తరం నక్షత్రం సందర్భంగా స్వామి వారికీ ఫలా పంచా మృతాలు తో అభిషేకం మహాపడి పూజా కార్యక్రమ శ్రీ బాస్యం శ్రీనివాస్ శర్మ గురుస్వామి కల్వకోట శ్రీనివాస్ రావు గురు స్వామి గుంజి మల్లికార్జున్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు శ్రీరామ్ శ్వేతా మధుకర్ దంపతులు చిరంజీవి మహాలక్ష్మి చేతుల మీదుగా అయ్యప్ప స్వాములకు బిక్ష ఆల్పా హారం ప్రారంభం చేసినారు ఈరోజు నుండి అయ్యప్ప స్వాములకు జనవరి 15వరకు అయ్యప్ప ఆలయంలో స్వాములకు ప్రతి రోజుబిక్ష ఉంట్నుది ఈకార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే విజ్జన్న చిత్రపటానికి పాలభిషేకం



**ఓదెల ప్రభాతవార్త.** ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్రపటానికి పాలభిషేకం చేశారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కు ఇచ్చిన హామీ మేరకు సన్న వరి ధాన్యానికి ఒక క్వింటల్ కు 500 రూపాయలు చొప్పున బోనస్ ఇస్తామని చెప్పడంతో బోనసు ఇవ్వటానికి సహకరించిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకోవడం జరిగిందని ఇది అన్ని వర్గాలకు మేలు చేసే ప్రభుత్వం ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు 500 బోనస్ ఇవ్వడంతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, చొప్పరి రాజయ్య కసిరెడ్డి మహేందర్ రెడ్డి గుంటి సదయ్య మచ్చ నర్సింగ్ సిరి శెట్టి రాహుల్ శ్రీనివాస్ కిషోర్ తదితర కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు

# పాదయాత్రను విజయవంతం చేయాలి

**ఓదెల ప్రభాత వార్త.** ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని , తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కరీంనగర్ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మొక్కులు తెలుస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు , పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు,రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ నేతృతంలో ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు ఉద్యమ నాయకుడు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఇటీవలే ముఖ్యమంత్రి కి లేఖ రాసారని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పొన్నం ప్రభాకర్ కు ఉద్యమకారుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ పాదయాత్రలో ప్రతి తెలంగాణ తొలి , మాలి దశ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కందుల సదాశివ , కర్ర లక్ష్మ రెడ్డి , మమిడి శంకరయ్య , తుమ్మల బాపు , జిగురు రాజేందర్ , బండరి చంద్రయ్య , బేరం యకయ్య , జంగం కొము రయ్య , తుమ్మల రమేష్ , గాజుల పడయ్య , కట్ల రాజు కొమురయ్య , అమ్ముల శంకరయ్య, అటిపెల్లి మల్లయ్య , ఉడుత రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ప్రధాన ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ప్రధాన ఆలయ అభివృద్ధికి విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు పిట్టల వెంకటేష్ లక్ష్మి దంపతులు 51116 రూపాయలను ఆలయ ట్రస్ట్ చైర్మన్ గుర్రం హనుమంత రెడ్డికి అందజేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో భాగంగా ఎవరైనా ఆలయ ట్రస్ట్ సభ్యులుగా చేరాలి అనుకుంటే ఆలయ ట్రస్టును సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు కోశాధికారి దండ లింగన్న సంయుక్త కార్యదర్శి దూస రాము కార్యవర్గ సభ్యులు దూస లక్ష్మీ నరసయ్య కొత్తపల్లి లక్ష్మణ్ బాబు అనుమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సాయి మహిళా సేవ సమితి ఆధ్వర్యంలో వనభోజనాలు

చొప్పదండి ప్రభాతవార్త



పట్టణంలోనిసాయి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీకమాసం వన బోజనాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గోదావరి స్నానాల అనంతరం ముక్తీశ్వరా స్వామి ని దర్శనం చేసుకొని వన భోజనాలు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి,సాంబయ్య,సాయిబాబా ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి,అరుణ , దండె లింగన్న, లావణ్య దూస రాము,లావణ్య దూస లక్ష్మినర్సయ్య,శారద కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు,విజయ పిట్టల లచ్చన్న, పద్మావతి దూస రమేష్,అరుణ మంద అంజయ్య, విజయలక్ష్మి తిక్క శివ శంకర్,అనూరాధ మంచికట్ల విఠల్, చింతల రవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ విద్యార్థులకు వైద్య పరీక్షలు

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ జోహార్ నవోదయ విద్యాలయంలోని విద్యార్థులకు చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది వైద్య పరీక్షలను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి విద్యార్థిని పరీక్షించి పలు వ్యాధులు సొ క కుండ ఉండేలా పలు జాగ్రత్తలను సూచించారు ధన్వంతరి వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలను తీసుకున్నారు ఈ సందర్భంగా ఆసుపత్రి సి హెచ్ ఓ ఆర్ వెంకటస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు ఆరోగ్యం బాగుంటేనే విద్యారంగంపై పట్టు సాధిస్తామని అన్నారు తాము వైద్య పరీక్షలను నిర్వహించేందుకు తమ సిబ్బంది సిద్ధంగా ఎప్పుడు ఉంటారని తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ కే ప్రమీల ఎం ఎల్ హెచ్ పి సమంత ఏ ఎన్ ఎం లు కే సునీత పి విజయలక్ష్మి ఆశ వర్కర్ పద్మ తదితరులు పాల్గొన్నారు



# ఒగ్గు కళా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నతుడు మిద్దె రాములు

**- న్యూఅర్బన్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మినారాయణ**

వేములవాడ, ప్రభాతవార్త.

ఒగ్గు కళా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నతుడు మిద్దె రాములని వేములవాడ మున్సిపల్ పరిధిలోని న్యూఅర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మినారాయణ అన్నారు. ఈ మేరకు సోమవారం పాఠశాల ఆవరణలో ఒగ్గు కథ పితామహుడు మిద్దెల రాములు 14వ వర్ధంతిని నిర్వహించారు. మిద్దె రాములు చిత్ర పటానికి ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మినారాయణ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒగ్గు కథ వింటే మిద్దె రాములని, మిద్దె రాములు అంటేనే ఒగ్గు కథని, ఆయన గజ్జె కట్టి ఆడితే యావత్ తెలంగాణ ఉద్రూతలూగిందని అన్నారు. నిరక్షరాస్యుడైన రాములుకు తెలంగాణ భాష, పౌరాణిక గాథలు తదితర అంశాలపై గట్టి పట్టుండేదని, ఎవరూ చెప్పలేనన్ని, ఎప్పుడూ వినని పక్షులు, చెట్లు, జంతువుల పేర్లతో సహా ఆయన ఒగ్గు కథలు జీవం పోసుకునేవని అన్నారు. ప్రాచీన పురాణాలు, చారిత్రాక గాథలే కాకుండా తన కథ ద్వారా సామాజిక చైతన్యాన్ని కలిగించాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు



దుర్శేటి లక్ష్మినారాయణ, బుడంగారి విజయ, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజూల, విద్యార్థులున్నారు.

# వేములవాడలో నకిలీ వైద్యులపై టిజిఎంసి కొరడా

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో సోమవారం టిజిఎంసి బృందం సభ్యులు డాక్టర్ బండ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా క్లినిక్ ఏర్పాటు చేసి యాంటిబయాటిక్స్ మందులు ఇస్తున్న వారిపై కొరడ ఝులిపించారు. గాంధీనగర్‌లోని అశ్విని క్లినిక్ నిర్వహిస్తున్న బెజ్జంకి రవీందర్ విచ్చలవిడిగా యాంటిబయాటిక్ ఇంజక్షన్ ఇస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. తెలంగాణ వైద్య మండలి చట్టం ప్రకారం 34, 54 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బండారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 300 మంది నకిలీ వైద్యులపై కేసులు నమోదు చేశామన్నారు. ఆసుపత్రులు ఏర్పాటు చేసి, రిజిస్ట్రేషన్ లేకుండా 10వ తరగతి మాత్రమే చదివి క్లినిక్‌లలో బెడ్స్ వేసి ఇన్‌పేషంట్ వైద్యం చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చిందని అన్నారు. అలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ వైద్య మండలి ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా ప్రతి జిల్లా, గ్రామంలో 30బృందాలు తనిఖీలు చేస్తూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హత లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నిరుపేదలకు వరం కల్యాణ లక్ష్మీ, సీఎంఆర్ఎఫ్

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండల కేంద్రం గల ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో సోమవారం తిమ్మాపూర్ మండలానికి చెందిన 105 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులతోపాటు 20 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, ఉప తహసీల్దార్ కె.లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి లు సంయుక్తంగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి, కల్యాణ లక్ష్మీ నిరుపేదలకు వరమని, ఆర్థిక సహాయాలను అందిస్తోందన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆ సాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లబ్ధిదారులకే నేరుగా చెక్కులు అందజేస్తున్నామని, నియోజకవర్గంలో ఎక్కువ మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం సత్వరం అందించే విధంగా కృషి చేస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా105 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద 24.85 లక్షల రూపాయల ఆర్థిక సహాయ మొత్తాలను చెక్కుల రూపంలో అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వృద్ధిలోకి రావాలని రమణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, జిల్లా పార్టీ కార్యాలయ ఇంచార్జి గోపు మల్లారెడ్డి, పార్టీ నాయకులు బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి,



మాచర్ల అంజయ్య, పోలు రాము, రమేశ్, రెడ్డిగాని రాజు, గుంటి మల్లేశం, రాములు యాదవ్, దివాకర్, ప్రభాకర్, ఆశిక్ పాషా, బుడిగె సంపత్, వంగల కిషన్ రెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, కుమార్, కొత్తపల్లి రాయమల్లు, గోదారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన డీఈవో

మానకొండూర్. ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను సోమవారం జిల్లా విద్యాధికారి సిహెచ్, జనార్ధన్ రావు సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని పాఠశాల హెచ్ఎం కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధుసూదనాచారి, హెచ్ఎం శ్రీనివాస్, పాల్గొన్నారు

# భోజన సక్రమంగా పెట్టడం లేదని విద్యార్థులు రోడ్డుపై ధర్నా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ధర్మపురి మండలం ఆరెపల్లి పాఠశాలలో విద్యార్థులకు బోజనం సరీగా పెట్టడంలేదని... జగిత్యాల లో విద్యార్థులు, వారి



తల్లిదండ్రులు ధర్నా నిర్వహించారు.. జగిత్యాల కరీంనగర్ రహదారిపై సోమవారం నిర్వహించిన ధర్నాలో వాహనాలు నిలిచిపోయాయి.. పురుగులు పట్టిన బియ్యం, నాసిరకం కూరగాయలతో బోజనం పెడుతున్నారని..వంట మనిషిని మార్చి మరో మనిషిని నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.....

# రమణయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి, జివిఆర్..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు రాపాక రమణయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మృతుడు కుటుంబాన్ని పరామర్శించి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమణయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం మృతుడి రమణయ్య చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అలాగే మాజీ జెడ్పిటిసి ఎడ్ల సుగుణాకర్ తల్లి రాధమ్మ ఇటీవల మృతి చెందగా ఎడ్ల సుగుణాకర్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ఊటూరు సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సతీష్, నాయకులు పిట్టల మధు, శ్యాంసోన్, తొంటి అశోక్, పాదం రాజు, పాదం భాస్కర్, నగునూరి సంపత్, పాదం రాజు, చుక్క రాజు, రాజయ్య,మల్లయ్య, దిలీప్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## బండపల్లిలో ఘనంగా మాజీ ఎంపీపీ వర్ధంతి వేడుకలు

చందుర్తి నవంబర్ 25 ప్రభాతవార్త :



చందుర్తి మాజీ ఎంపీపీ గడ్డం రవీందర్ రెడ్డి మూడవ వర్ధంతి వేడుకలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గడ్డం రవీందర్ రెడ్డి విగ్రహానికి గ్రామ ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, మాజీ ఎంపీటీసీ గడ్డం రణధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ మాజీ ఎంపీపీ గడ్డం రవీందర్ రెడ్డి బండపల్లి గ్రామ సర్పంచ్ గా, రెండు పర్యాయాలుగా చందుర్తి ఎంపీపీగా పనిచేసే గ్రామాన్ని, మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపారన్నారు, రవీందర్ రెడ్డి బహుజన సమాజ్ పార్టీలో రాష్ట్రం పదవితోపాటు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష పదవిని చేపట్టారు, రవీందర్ రెడ్డి పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేశారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ నాయకులు గడ్డం సంజీవరెడ్డి, దామోదర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బింగి స్వామి, గోగుల బాబు, మల్యాల నర్సయ్య, అంబాల దాసు, వికృతి శ్రీనివాస్, కుమ్మరి స్వామి, కాశీనాథం, సుధాకర్ రెడ్డి, నాగరాజు, ప్రణయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల.. చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

చందుర్తి నవంబర్ 25 ప్రభాతవార్త:



హలో మాదిగ చలో హైదరాబాద్ పోస్టర్ ను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో సోమవారం మాల మహానాడు మండల నాయకులు బత్తుల కమలాకర్ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు, డిసెంబర్ 1 తేదీలో హైదరాబాద్ లో మాల మహానాడు ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఈ బహిరంగ సభకు పెద్ద ఎత్తున మాలలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాత దాసు, రామస్వామి,దేవయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గత 20 ఏళ్లుగావైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఏ ఎన్ ఎం లను ఎలాంటి రాత పరీక్షా లేకుండా రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ ఏ ఎన్ ఎం ల జే ఏ సి నాయకురాళ్ళు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు సోమవారం జగిత్యాలలో ప్రజావాణిలో ఏ ఎన్ ఎం లు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గాండ్ల మధురిమ మాట్లాడుతూ గత మా సమస్యలు ను పరిక్షించడానికి ఏడాది క్రితం ముగ్గురు సభ్యులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నేటికి సమావేశం కాలేదనివాపోయారు. సర్వీస్ ప్రకారం వెయిటేజ్ కింద 50 మార్కులు ఇవ్వాలని,వయే పరిమితిని ఎత్తివేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఎక్స్‌గ్రేషియ, ఆరోగ్యాభిమ సౌకర్యం కల్పించాలని కోరారు. అంతకుముందు ఏ ఎన్ ఎం లు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. సాధుల వసంత, నీరజ, పద్మ, స్వరూప, జ్యోతి, మధులత,, ఉమారని, సుప్రియ,ఉజ్వల, శారదా, మేరీ, ఎలిజబెత్, రాజశ్రీ, సునీత, ఇంద్రాణి, సుమలత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

- మత్తుకు బానిసైతే జీవితం చిత్తే
- సైబర్ నేరాలపై అవగాహన అవసరం
- గోదావరిఖని ఏసిపి మడత రమేష్
- విద్యార్థులకు అవగాహన



ముత్తారం, ప్రభాతవార్త.

జీవితంలో విద్యార్థి దశ కీలకమైందని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ ఆధ్వర్యంలో మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్లో సోమవారం విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోదావరిఖని ఏసిపి మడత రమేష్, మంథని సిఐ రాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి మడత రమేష్ మాట్లాడుతూ లక్ష్యాలను ఎంచుకొని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. తాత్కాలిక ఆనందం కోసం చెడు అలవాట్లు చేసుకుంటే వాటికి బానిసలవుతారని, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితం చిత్తవుతుందని, భవిష్యత్‌తోపాటు ఆరోగ్య పరంగా నష్టపోతారని అన్నారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక ప్రపంచంలో రోజు రోజుకు మొబైల్ వినియోగం పెరిగిపోతుందని, అన్ని విషయాల్లో మొబైల్‌తో లింకై ఉంటున్నాయని, దీన్ని ఆసరాగా చేసుకొని ఏదో లేని పోని ఆశలు చూపించి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. కొత్తగా పెళ్లి కార్డ్స్ ఎపికె ఫైల్స్, డిజిటల్ అరెస్ట్‌లని సైబర్ నేరాలకు మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. తెలిపారు. యువత ఇంటర్నెట్‌ను పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్నారని, ఫోన్ చేసి ఏటిఎం, పిన్ నెంబర్, సివివి, బ్యాంక్ ఖాతా తదితర వివరాలను కోరితే ఇవ్వవద్దని, సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని, తద్వారా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ఉండవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించి, పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యా యులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.




## రెండు గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లకు పక్కా భవనాల మంజూరు

- మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని హరిపురం, లక్కారం గ్రామాల్లో గల అంగన్‌వాడీ సెంటర్లకు పక్కా భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు మంథని నియోజక వర్గంలో 8 గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఇందులో ముత్తారం మండలంలోని హరిపురం, లక్కారం గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్ల పక్కా భవనాల నిర్మాణాలకు 12లక్షల రూపాయల చొప్పున ఎన్ఆర్ఈజిఎస్, 15 ఫైనాన్స్, ఇతర నిధుల నుంచి నిధులు మంజూరు అయ్యాయి. మండలంలో రెండు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబు ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# నిబంధనలు అతిక్రమిస్తున్న ఆర్ఆర్‌వైన్స్‌పై చర్యలు తీసుకోరా !

- మౌనం వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న ఆర్ఆర్ వైన్స్‌లో ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వాహణ జరుగుతున్నను సంబంధిత అధికారులు పట్టించుకోకపోవటం విచారకరం. స్థానిక ప్రధాన చౌరస్తాలో ఉన్న ఈవైన్స్‌లో అనేక రకాలుగా నిబంధనలను ఉల్లంఘించి విక్రయాలు సాగిస్తున్నారని మైనర్ బాలురకు మందు అమ్ముతున్నారని సమయపాలన పాటించటంలేదని తదితర విషయాలపైన జిల్లా బిజెపి అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్ మంథని ఎక్సైజ్ సిఐతో పాటు జిల్లా ఎక్సైజ్ అధికారికి ఫిర్యాదు చేసినను వారు ఆర్ఆర్‌వైన్స్‌పైన ఏలాంటి చర్యలు తీసుకోలేక పోయారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వైన్స్ దుకాణంపైన ఎందుకు చ్యలు తీసుకోవటం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. బెల్టుదుకాణాలకు నేరుగా వైన్స్ షాపుల నండి విచ్చలవిడిగా మందు సరఫరా చేస్తున్నను ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవటం లేదు. ఒక పోలీసులు బెల్టు దుకాణాలపైన చర్యలు తీసుకుంటూ బెల్టు దుకాణాలను నిర్వహిస్తున్న వారికి కౌన్సిలింగ్ సైతం ఇచ్చారు. కాని సంబంధిత శాఖ అధికారులు మాత్రం ఈవిషయాన్ని పట్టించుకోవటం లేదని పలువురు వాపోతున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నను ఏలాంటి చర్యలు తీసుకోలేని ఎక్సైజ్ అధికారులు ఆర్ఆర్‌వైన్స్‌పైన ఏవిధంగా చర్యలు తీసుకుంటారని ప్రజలు అంటున్నారు.

## ఆర్ఆర్‌వైన్స్‌పై విచారణకు ఆదేశించిన అడిషనల్ కలెక్టర్

- జిల్లా బిజెపి అధికార ప్రతినిధి క్రాంతికుమార్

మంథని పట్టణంలోని ఆర్ఆర్‌వైన్స్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం



విక్రయాలు నిర్వహిస్తున్నారని పూర్తి ఆధారాలతో సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుకు బిజెపి అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతికుమార్ ఫిర్యాదు చేశారు. ఆర్ఆర్‌వైన్స్‌లో జరుగుతున్న అక్రమాల గురించి మైనర్లకు మద్యం విక్రయాలు చేయటం నిబంధనలు పాటించ చకపోవటం మొదలైన వాటి గురించి మంథని ఎక్సైజ్ సిఐకి జిల్లా ఈఎస్‌కు పిర్యాదు చేసినను పట్టించుకోలేదని ఆయన అదనపు కలెక్టర్‌కు వివరించారు. దీనితో స్పందించిన అదనపు కలెక్టర్ పెద్దపల్లి టాస్క్‌పోర్సు సిఐ శిరీషను ఈ విషయం పైన విచారణ చేపట్టి నివేదిక అందించాలని ఆదేశించారు.

## దశ దిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రానికి చెందిన కోలేటి శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబ సభ్యులు ఆయన దశదిన కర్మను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ఆధ్వర్యంలో నాయకులు మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, నాయకులు బొబ్బిలినేని బుచ్చం రావు, అజీమ్ ఖాన్, తూటి రఫీ, గాదం శ్రీనివాస్, తాటి పాముల శంకర్, అమ్ము వెంకటస్వామి, అనుము రామస్వామి, గుడి కొండల్ రెడ్డి, గుజ్జ లింగారావు, కోల విజయ్, బాలసాని రాజ్‌కుమార్, చల్ల సది, గుడి రాములు, తీగల సత్యనారాయణ రావు తదితరులున్నారు.

## రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

మంథనిరూరల్ ప్రభాతవార్త

మంథని వ్యవసాయ వ్యవసాయ మార్కెట్ను సోమవారం సందర్శించి రైతులు హమాలీ కార్మికులు కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకొని కరపత్రాలను విడుదల చేసారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లో కాంటాల సంఖ్యను పెంచి కొనుగోళ్ల వేగవంతం పెంచాలని డిమాండ్ చేశారు. రైతులు నెలల తరబడి కాంటాల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని అకాల వర్షాలు వస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. మార్కెట్లో సరిపడ జల్లడ మిషన్లు అందుబాటులో ఉంచాలని గోన సంచుల కొరత లేకుండా చూడాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులను సక్రమంగా రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. రైతులకు C2+5 ప్రకారం కనీస మద్దతు ధర చట్టం చేయాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలని రైతు కార్మిక వ్యవసాయ కూలీల న్యాయమైన డిమాండ్లను సాధన కోసం నవంబర్ 26న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బావు రవి, రైతు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు



## సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీలో తప్పులు దొర్ల వద్దు

రామగిరి ప్రభాతవార్త:



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ లో తప్పులు దొర్ల వద్దని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి (డీ. ఎల్. పీ. ఓ) కొమ్మెర సతీష్ కోరారు. ఈ మేరకు రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న డేటా ఎంట్రీ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. రామగిరి మండలంలో ప్రభుత్వము సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే అంశాలపై సర్వే నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏన్యుమరేటర్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ బ్రీ శైలజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు పల్లె అనిత, పర్కాల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్,ఐకేపీ ఏపీఎం గొట్టె స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ క్రమంలో రామగిరి మండలంలోని పూర్తి అయిన సర్వే ఫారంలను కంప్యూటర్ లో భద్రపరుస్తున్నారన్నారు.ఈ మేరకు గత మూడు రోజులుగా డేటా ఎంట్రీ పనులు వేగవంతంగా నడుస్తున్నాయని, మండలంలో సర్వే దాదాపుగా పూర్తికా వచ్చిందన్నారు.డోర్ లాక్ ఇల్లు మినహా అన్ని గృహాల సర్వే పూర్తి అయిందని తెలిపారు.

## నేడు మంథనిలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

- పలు అబివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలో పలు అభివృద్ది పనులకు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు నేడు శంకు స్థాపనలు చేయనున్నారు. మంగళ వారం ఉదయం 11 గంటలకు మంథని మండలం ఖానాపూర్ నుండి ఎల్.మడుగు వరకు డబల్‌రోడ్డు నిర్మాణం రూ. 7కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపనన చేయనున్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 1గంటకు నాగారం గ్రామంలో రూ..2లక్షలతో నిర్మించే హెల్త్ సబ్‌సెంటర్ భవనానికి శంకుస్థాపన చేయనున్నారు . అనంతరం పట్టణంలోని శివకిరణ్ గార్డెన్స్‌లో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొనటంతో పాటు మండలంలోని అంగన్‌వాడీ పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన నూతన దుస్తులు, పాఠశాలలకు ఫర్నిచర్ పంపిణీ చేయనున్నారు.

# కేశోరాంలో కార్మికుల విధుల బహిష్కరణ, ధర్నా

## ఈనెల 29కి వాయిదా పడ్డ చర్చలు

పాలకుర్తి ప్రభాత వార్త:



కేశోరాం సిమెంట్ కంపెనీ కార్మికులు సోమవారం విధులు బహిష్కరించి ధర్నాకు దిగారు. దీపావళి బోనస్ విషయంలో యాజమాన్యం జాప్యం చేస్తుందని ఆరోపిస్తూ కంపెనీలో ఉన్న రెండు కార్మిక సంఘాలు ధర్నాకు పిలుపునివ్వడంతో సోమవారం కార్మికులంతా విధులు బహిష్కరించి కంపెనీ ప్రధాన ద్వారం ముందు బైఠాయించారు. రెండు కార్మిక సంఘాల అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి, కౌశిక హరి నేతృత్వంలో వందల మంది కార్మికులు ఉదయం 5:30 మొదటి షిఫ్ట్ నుండి విధులు బహిష్కరించి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా కార్మికులు యాజమాన్యం కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. న్యాయంగా తమకు రావలసిన బోనస్ గతంలో మాదిరిగా ఇవ్వాలని నినదించారు. రెండు కార్మిక సంఘాలు వేరువేరుగా బైఠాయించి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ దశలో కంపెనీ ఫ్యాక్టరీ మేనేజర్ పరచ పార్థసారథి కార్మికుల వద్దకు వచ్చి ఒకరోజు కావాలని కోరడం జరిగింది. కానీ రెండు కార్మిక సంఘాలు కూడా ఆయన విజ్ఞప్తిని తిరస్కరించాయి. సాయంత్రం వరకు కార్మికుల ధర్నా కొనసాగింది. మరోవైపు కంపెనీ ముందు కార్మికుల ధర్నా కొనసాగుతున్న దశలోనే యాజమాన్యం ప్రతినిధులు ఎన్టిపిసి కార్మిక శాఖ అధికారులను కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చల్లో గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు కూడా హాజరయ్యారు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ యూసుఫ్ ఈ సందర్భంగా కార్మిక గుర్తింపు కార్మిక సంఘాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 15 రోజులు ముందుగా సమ్మె నోటీస్ ఇవ్వాలని ఇలా ఉన్న ఫలంగా సమ్మెకు దిగడం కుదరదని పేర్కొన్నారు. జీవో ప్రకారంగా యాజమాన్యం ఇవ్వాల్సిన బోనస్ ఇవ్వటం జరిగిందని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ దశలో కార్మిక సంఘాల ప్రతినిధులు అభ్యంతరాలను లేవనెత్తారు. దీంతో ఈనెల 29న లేబర్ కమిషనర్ సమక్షంలో మరోసారి సమావేశం అవుదామని ఆయన సూచించారు. ఆయన సూచనను యాజమాన్యం ఇటు గుర్తింపు కార్మిక సంఘం అంగీకరించింది. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సూచన మేరకు తాము సమ్మెను విరమిస్తున్నట్టు గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ కార్మికులను ఉద్దేశించి ప్రకటించారు. ఇక కాంటాక్ట్ కార్మికుల సమ్మెకు సంబంధించి ఫ్యాక్టరీ మేనేజర్ పార్థసారథి యూనియన్ అధ్యక్షుడు కౌశిక్ హరితో చర్చించారు. గుర్తింపు కార్మిక సంఘం చర్చలు 29న ఉన్నందున ఆ మరుసటి రోజు కాంటాక్ట్ కార్మిక సంఘం తో సమావేశం ఏర్పాటు చేసి న్యాయం జరిగే విధంగా తోడ్పాటు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఫ్యాక్టరీ మేనేజర్ పార్థసారథి హామీతో ఇటు కాంట్రాక్ట్ కార్మిక సంఘం కూడా తమ సమ్మెను విరమించడం జరిగింది.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ను సందర్శించిన సిపి.శ్రీనివాస్

## -గ్రామాలలో విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలి.సిపి శ్రీనివాస్

ఓదెల ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఓదెల మండలంలోని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ సందర్శించినారు పోలీస్ వ్యవస్థ పటిష్ట రూపకల్పనలో భాగంగా గ్రామాలలో విజబుల్ పోలీసింగ్ నిర్వహించి మరింత ప్రజలకు చేరువయ్యే తీరును తీసుకుంటున్నామని రామగుండం సిపి.ఎం శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న ప్రతి కదలికను విజుబుల్ పోలీసింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ మెరుగైన తీరు రూపకల్పనతో ముందుకెళ్తున్నామని అన్నారు. స్టేషన్ తాలూకా కేసుల రికార్డులను పరిశీలించి ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు నేరాల తీరు రాబోయే ఎన్నికల కు సంబంధించి సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ వివరాలు అలాగే సిబ్బంది సమస్యలు ఎస్సైని అడిగి తెలుసుకున్నారు.బ్లూ కోర్ట్ సిబ్బంది తప్పనిసరిగా చేయవలసిన అంశాలపై అప్రమత్తం చేశారు, గ్రామాల్లో పల్లెనిద్ర నిర్వహణతో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారంకు అనువైన మార్గాలపై దృష్టి పెట్టాలని సూచించారు. మత్తు పదార్థాలు, అసాంఘిక కదలికలపై మరింత నిఘా ఉంచాలని



ఆదేశించారు.గతంలో ఇక్కడ నమోదైన హత్య కేసు విషయంలో ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ ఆధారంగా త్వరలో చార్జ్ షీట్ వేసి కన్విక్షన్ తీసుకుంటామని అలాగే చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో డిసిపి చేతన, ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ సుబ్బారెడ్డి, స్టేషన్ ఎస్ఐ అశోక్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు

# మల్యాల గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటు

## -రీజనల్ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ

చందుర్తి నవంబర్ 25 ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో నూతనంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ని ఏర్పాటు చేస్తూ రీజనల్ కార్యాలయం నుండి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు, గ్రామంలో యూనియన్ బ్యాంకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దృష్టికి గ్రామ ప్రజలు తీసుకువెళ్లగా కలెక్టర్ కార్యాలయంలో బ్యాంకర్ల సమావేశంలో చందుర్తి మండలం మల్యాల గ్రామంలో బ్యాంక్ ఏర్పాటు చేయవాల్సిందిగా రీజినల్ మేనేజర్ ను ప్రభుత్వ విప్ కోరగా వెంటనే స్పందించి మాల్యాల గ్రామంలో బ్యాంక్ ఏర్పాటు చేవాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారు, కోరిన వెంటనే బ్యాంక్ ఏర్పాటు కు కృషి చేసిన ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ,రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు మల్యాల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యను కలిసిన పర్శరాములు

చందుర్తి నవంబర్ 25 ప్రభాతవార్త



హైదరాబాద్ రవీంద్రభారతి లో సోమవారం జరిగిన బీసీ ల సమరభేరి కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్,కృష్ణయ్యను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు కలిశారు, బీసీల హక్కుల కోసం ఐకమత్యంగా పోరాటం చేయాలని, త్వరలోనే రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటిస్తానని కృష్ణయ్య తెలిపినట్లు మ్యాకల పర్శరాములు తెలిపారు, ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి ఎడ్ల నరేందర్, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, సోషల్ మీడియా ఇంచార్జి సంబు ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులకు అండగా నిలుస్తున్న మంథని గోదావరి అర్బన్ బ్యాంక్ సిబ్బంది

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలో రచ్చపల్లి గ్రామానికి చెందిన రాజయ్య, ఎల్లక్క, చిరు వ్యాపారం చేసుకుంటున్న నిరుపేద వృద్ధులకు గోదావరి అర్బన్ బ్యాంక్ మంథని శాఖ వారు చిరు వ్యాపారానికి బాసటగా నిలుస్తూ సమాజ సేవలో తమ వంతు బాధ్యతగా చిరు వ్యాపారం చేసుకుంటున్న నిరుపేద వృద్ధులకు ఎండకు వానకు ఉపయోగపడేలా గొడుగును అందించి మానవత దృక్పథాన్ని చాటుకున్న మంథని గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ కోరవేని రమేష్, బ్యాంక్ సిబ్బంది కొత్త గణేష్, జంజర్ల శ్రీధర్ , ఈ కార్యక్రమంలో నర్సింగరావు, సల్పాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్ల వేతనాలు అందేలా చూడాలి

ప్రభాతవార్త ఎలిగేడు :

ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లుగా పనిచేస్తున్న మాకు మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వేతనాలు మంజూరు చేసి అందించాలని తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల పారిశుద్ధ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కవ్వం పెల్లి నారాయణ సోమవారం పెద్దపెల్లి డీఈవో మాధవికి వినతిపత్రం అందజేశారు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న మాకు జీతాలు అందేలా చూడాలని కోరారు

## పీ హెచ్ సి ఆధ్వర్యంలో కాట్నపల్లిలో వైద్య శిబిరం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



గర్రెపల్లి పిహెచ్ సి ఆధ్వర్యంలో కాట్నపల్లి గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు . గ్రామంలో ఇటీవల డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదు కాగా గర్రెపల్లి వైద్యాధికారి అనుదీప్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి బిపి, షుగర్ వ్యాధి గ్రస్తుల కు రక్త పరీక్షలు నిర్వహించి, వివిధ రకాల వ్యాధులకు మందులు అందించారు. 68 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. డెంగ్యూ సోకిన వ్యక్తి ఇంటి పరిసరాల్లో దోమల నివారణ కు ఫైరింత్రం (స్ప్రేయింగ్ చేయించారు. ఫరాహ్ మక్సూ న్ , అనిసుద్దీన్ , వెంకట రెడ్డి, రమేష్ , వెంకన్న , కవిత, ఆశాలు, విజయ, లావణ్య పాల్గొన్నారు.

## బైండోవర్ ఆంక్షలు ఉల్లంఘించిన మహిళకు జైలు శిక్ష

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం కల్వచర్లకు చెందిన బాలసాని సత్తెమ్మ అనే మహిళ బైండోవర్ ఆంక్షలు ఉల్లంఘించినందుకు జైలు శిక్ష విధించినట్లు మంథని ఎక్సైజ్ సీఐ రాకేష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సత్తెమ్మ గుడుంబా విక్రయించినందుకు గతంలో రామగిరి తహసీల్దార్ ఎదుట హాజరు పరచి బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఇటీవల సత్తెమ్మ బైండోవర్ ఆంక్షలను ఉల్లంఘించి గుడుంబా అమ్ముకాలు చేయడంతో కేసు నమోదు చేసి రామగిరి తహసీల్దార్ ఎదుట హాజరు పరచగా లక్ష రూపాయల జరిమానా విధించారు.జరిమానా కట్టనందున రామగిరి తహసీల్దార్ 284 రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఎవరైన గుడుంబా విక్రయించిన, రవాణ చేసిన, తయారు చేసినా లక్ష రూపాయల జరిమానా లేదా ఏడాది జైలు శిక్ష విధించబడుతుందని సీఐ ఏ రాకేష్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# సెపక్ తక్రా ఉపాధ్యక్షునికి సన్మానం

రామగిరి ప్రభాతవార్త :



సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎంపికైన పూదరి సత్యనారాయణ గౌడ్ ను సోమవారం బీఆరెస్ మండల నాయకులు శాలువా పూలమాలతో సత్కరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాం క్షించారు. మండల బీఆరెస్ అధ్యక్షుడు శెంకేషి రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర బీఆరెస్ యువజన నాయకుడు జక్కు రాకేష్, బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు బుర్ర శంకర్ గౌడ్, రొడ్డ శ్రీనివాస్, ఎండీ. ఇబ్రహీం, మట్ట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవునిపల్లి లక్ష్మీ నృసింహ దేవాలయ హుండీ లెక్కింపు

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలంలోని దేవుని పల్లెలో ఐదు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలు ,రథో త్సవములు దేవాలయ చైర్మన్ బొద్దుపల్లి సదయ్య , ఈవో ముద్దసాని శంకర్ల ఆధ్వర్యంలో ఘ నంగా జరిగాయి. సోమవారం ఆలయంలో హుండీ లెక్కింపు జరిపారు. సేవా టికెట్ల ద్వారా 2 లక్షల 53 వేల ఆరు రూపాయలు, తై బజార్ తో 38 వేల 650 రూపాయలు, వేలంల ద్వారా 5 లక్షల 37 వేల 700 రూపాయలు, హుండీ ద్వారా 6 లక్షల 51 వేల 126 రూపాయలు మొత్తం కలిపి 14 లక్షల 80 వేల 400 వందల 82 రూపాయల ఆదాయం వచ్చిందని ఈవో శంకర్ తెలిపారు .

# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

**- ప్రజావాణి ఫిర్యాదులు 35 - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్ బిఎస్ లత అదనపు కలెక్టర్ గౌతంరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరఖాస్తుదారుని సమస్యపై వచ్చే ఆర్జీలను ఆయా సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకొని అర్జీదారునికి తెలియజేయాలని అన్నారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 పిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,రెవెన్యూ అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ఆర్డీవోలు, మధుసూదన్,ఎన్.శ్రీనివాస్,జివాకర్,కలెక్టరేట్ ఏవో హన్మంతరావు,డిఆర్డీఏ రఘువరుణ్,వివిధ సంబంధిత జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి అర్జీలను పరిశీలించి, త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, డి.వేణులతో కలిసి పాల్గొని ప్రజల దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత అధికారులకు కేటాయిస్తూ ప్రజల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి రెవెన్యూ శాఖకు సంబంధించి 6 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 19 దరఖాస్తులు, మొత్తం 25 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు తదితరులున్నారు.



# రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం

**- భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు - స్వామివారిని దర్శించుకున్న లక్ష మంది భక్తులు**



**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. సత్యనారాయన వ్రతం కల్యాణాలు జరిపించుకున్నారు. స్వామివారి దర్శనానికి సుమారు ఐదు గంటల సమయం పట్టింది. లక్ష పై చిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. ఉదయం నుంచే మహిళలు భక్తి శ్రద్ధలతో ఆలయం ముందు రావి చెట్టు వద్ద దీపాలు వెలిగించారు.

**ఆలయంలో ప్రత్యేక పూజలు...** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆలయంలోని కల్యాణ మండపంలో వైభవంగా మహాలింగార్చన గావించారు.

# ఆశా వర్కర్లను ఆదుకోండికనీస వేతనాన్ని అమలు చేయించండి

**కేంద్రమంత్రికి ఆశా వర్కర్ల వినతిరాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ**

**కరీంనగర్‌ప్రభాతవార్త** తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల(ఆశా) న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రబియా బేగం, దోసపాటి సరితతోపాటు పలువురు నాయకులు బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గత 18 ఏళ్లుగా ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్తలుగా పనిచేస్తూ శిశు మరణాలను తగ్గించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నామని వారు చెప్పారు. ప్రభుత్వ పథకాలు అమలు, సర్వే కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ కనీస వేతనం అమలుకాక, ఉద్యోగ భద్రత లేక చాలీచాలనీ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు కూడా లేకపోవడంతో అనారోగ్యం పాలైతే ఆసుపత్రి చికిత్స చేయించుకునేందుకు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. తమ సేవలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నెలసరి వేతనం రూ.18 వేలుగా నిర్ణయించి అమలయ్యేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరారు. అట్లాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇప్పించాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతినెలా 4 సెలవులు ఇవ్వాలని కోరారు. లెప్రసీ, టీబీ కార్యక్రమాలు నిర్వహిస్తే తగిన డబ్బులు చెల్లించేలా సర్క్యులర్ ఇప్పించాలని వేడుకున్నారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఆశా వర్కర్ల డిమాండ్లు న్యాయమైనవేనని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్,
ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్,
అంతర్గాం, రామగుండం,
జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం ఎంపీడీవో శైలజ రాణి తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ కళాశాలకు స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కేజీబీవీ పాఠశాలకు వెళ్లి విద్యాలయ ఆవరణ తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా లేదా వాటి వివరాలు ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం, కోడిగుడ్లు ,పండ్లు వంటి పౌష్టికాహారం అందించాలని తెలిపారు. కాస్మెటిక్ వివరాలను పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని టాయిలెట్స్ ,హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను, స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల పరిసర పరిశుభ్రత పాటించాలని ప్రిన్సిపల్ మంజులకు సూచించారు. దోమల నివారణకై విద్యాలయ ఆవరణ లోపల స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవరకొండ ఉమేష్ పాల్గొన్నారు.

## ఆన్లైన్ ఎంట్రీ త్వరితగతిన చేయాలి

**డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్**

రామగిరి ప్రభాతవార్త



సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ ఎంట్రీ త్వరిత గతిన చేయాలని మంత్రి డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కోరారు. సోమవారం కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఆన్లైన్ ఎంట్రీ లను ఆయన పరిశీలించారు. కమాన్ పూర్ మండలంలో 9 గ్రామాల్లో 8975 దరఖాస్తులు రావడం జరిగిందని ఇందులో భాగంగా గత మూడు రోజులుగా జరుగుతున్న ఎంట్రీలో ఇప్పటివరకు 1195 దరఖాస్తులు ఎంట్రీ అయినట్లు ఆయన తెలిపారు. పై స్థాయి అధికారుల ఆదేశానుసారం వెంట వెంటనే ఎంట్రీ పూర్తి చేయాలని కోరారు. ఎంట్రీ రిపోర్ట్ వెంట వెంటనే పై అధికారులకు పంపించాలని ఆయన అన్నారు. ఆయన వెంట ఇన్చార్జి ఎంపీడీవో కాటం భాస్కర్ గ్రామ కార్యదర్శులు కుమార్, అంబటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే దొంగలను పట్టుకుంటాం

**గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు**

రామగిరి ప్రభాతవార్త



కమాన్ పూర్ మండల కేంద్రంలోని సాగి అంజలి ఇంట్లో జరిగిన దొంగతనంలో నిందితుల్ని త్వరలోనే పట్టుకుంటామని గోదావరిఖని టూటౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు అన్నారు. మండల కేంద్రంలోని సాగి అంజలి ఇంట్లో లేని సమయంలో దొంగలు పడి సుమారు 10 తులాల బంగారంతో పాటు లక్ష పదివేల రూపాయల నగదును దొంగలు తస్కరించారు. దొంగతనం జరిగిన సాగి అంజలి ఇంటిని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు తో పాటు స్థానిక ఎస్సై కొట్టే ప్రసాద్, సిసిఎస్ ఎస్ఐ మామిడాల చంద్రశేఖర్ ,హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ గౌడ్ తో పాటు క్లూస్ టీం మరియు డాగ్ స్కాడ్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ ప్రసాదరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని సీసీ కెమెరాలు పరిశీలించడం జరుగుతుందని అలాగే డాగ్ స్క్వాడ్ మరియు క్లూస్ టీం ద్వారా ఆనవాళ్లను బట్టి దొంగలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ కోరారు.

## రోడ్డున పడ్డాం ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి

రామగిరి ప్రభాతవార్త



ఇల్లు కాలిపోయి రోడ్డున పడ్డామని తమకు ఇందిరమ్మ గృహం ఇప్పించాలని కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కంజుల స్వరూప తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. నా యొక్క భర్త అయినా కౌజుల శ్రీనివాస్ కు మతిస్థిమితం లేక తమ ఇంటికి నిప్పు పెట్టినాడని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీంతో ఇంట్లో సామాగ్రి మరియు నగదు పూర్తిగా కాలిపోయిందని పేర్కొన్నారు. తమ భర్త అనారోగ్యంతో బాధపడుతుండగా అతని చికిత్స నిమిత్తం 10 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. తమకు ఇందిరమ్మ గృహం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత....

తిమ్మాపూర్, ప్రభాత వార్త

తిమ్మాపూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పర్లపల్లి పాఠశాల విద్యార్థులకు సోమవారం విజన్ రెస్క్యూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్, సాఫ్ట్ బాల్ కిట్, స్కిప్పింగ్ రోప్స్ క్రీడా సామాగ్రిని అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు దేవా శంకర్ తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థులు స్వచంద సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ ప్రేమ్కుమార్,కమ్యూనిటి మొబిలైజర్ తిరుపతి, ఉపాధ్యాయులు,సీఆర్పీ తదితరులు పాల్గొన్నారు

## మహిళల భద్రత షీ టీం లక్ష్యం

రామగిరి ప్రభాతవార్త



మహిళల భద్రతే షీ టీం లక్షయం అని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. సోమవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో కమన్ పూర్, రొంపికుంట లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్తులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, హెడ్ మాస్టర్ నిర్మల జ్యోతి ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధి కూలీలను సన్మానించాలి

రామగిరి ప్రభాతవార్త

ప్రజా పాలన విజయోత్సవ భాగంగా ఉత్తమ ఉపాధి కూలీలను సన్మానించడం జరుగుతుందని డి ఎల్ పి ఓ కొమ్మెర సతీష్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఉపాధిహామీ కూలీలచే మరియు సిబ్బందిచే ప్రత్యేక సమావేశాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన విజయోత్సవాలు మరియు భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయని సతీష్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఉపాధి హామీ కూలీ నుండి అత్యధిక పనిచేసిన వారికి సన్మానం అలాగే గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ ని మొక్కల పెంపకంలో బాగా పనిచేసిన వాచ్మెన్ ను సన్మానించడం జరుగుతుందని డిఎల్పిఓ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఎంపీడీవో కాటం భాస్కర్ ఉపాధి హామీ ఏపీవో లావణ్య కార్యదర్శిలు రాజ్ కుమార్ , అంబటి శంకర్, బచ్చల ప్రసాద్, రామ్మోహన్, అమల, అమీనా, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరంలో జనవరి 5, 6, 7 తేదీలలో జరగనున్న అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త;అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం(తి।దీళిలీ )రెండవ జాతీయ మహాసభ తెలంగాణ రాష్ట్రంలో దళిత హక్కుల పోరాట సమితి దీబీశిళీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో జనవరి 5 6 7 తేదీలలో జరగనున్నది ఈ జాతీయ మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని జగిత్యాల జిల్లా తి।గిగీది కార్యాలయంలో జరిగిన దళిత హక్కుల పోరాట సమితి సమావేశానికి అధ్యక్షతన వహించిన మోనుగూరి హనుమంతు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ సమావేశ అనంతరం కరపత్రాన్ని విడుదల చేశారు. దీన్ని ఉద్దేశించి దళిత హక్కుల పోరాట సమితి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు పూర్తి చేసుకున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు దళితుల దరిచేరడం లేదు భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించడం మహత్తరమైనది. సమన్యాయ కల్పనలో మన ప్రభుత్వాల కృషి లోపం కనిపిస్తున్నది తరతరాలుగా అణచివేత అంటరానితనం,వివక్షత, దోపిడి, పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభివృద్ధి లక్షయంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం విద్య, వైద్య,వ్యాపారాన్ని రద్దు చేయాలని ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం దేశ సంపదలో దళితుల వాటా కోసం సమర శంఖారావం పూరించడానికి 2025 జనవరి 5 6 7 నా మోక్షగుండం విశ్వేశ్వరాయ భవన్ హైదరాబాదు నగరంలో జరుగుతాయని ప్రకటించారు.. ఈ జాతీయ మహాసభలు దళితుల సమస్యలు చర్చించి పరిష్కరించుకునేందుకు దోహదపడతాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మోనుగూరి హనుమంత్, జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్,జిల్లా సహాయ కార్యదర్శిరామిండ్ల రాంబాబు,జిల్లా నాయకులుశనిగారపు ప్రవీణ్, బొమ్మల పురుషోత్తం, బొల్లె లక్ష్మీరాజం, మోనుగూరి గంగా నర్సయ్య, చిలుముల మైసయ్య, గుండు నారాయణ, వెన్న మహేష్,డి.వి రాజు..తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో అనర్హులకు హిందీ ఉద్యోగాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇటీవల జరిగిన డీఎస్సీ 2024 ఉపాధ్యాయ నియామకాలలో నోటిఫికేషన్ కు విరుద్ధంగా అధికారులు వ్యవహరించడంతో అనర్హులకు ఉద్యోగాలు వచ్చాయని దీనివలన అర్హులైన హిందీ పండిట్లకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తున్నారు .సోమవారం కలెక్టర్ సత్యప్రసాద్ ను కలిసి వినతి పత్రం అందించారు. కలెక్టర్ స్పందిస్తూ విచారణ జరుపుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు .అర్హత గల అభ్యర్థులు మాట్లాడుతూ నియామకాలలో హిందీ పండిట్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు . నోటిఫికేషన్ లో పేర్కొన్నట్లు మూడేళ్ల డిగ్రీ కోర్సులో తప్పనిసరిగా హిందీ ఉండాలని , డిగ్రీలో సెకండ్ లాంగ్వేజ్ హిందీ తీసుకుంటే గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఎమ్ . ఎ. హిందీ చేసిన వారు అర్హులవుతారని అన్నారు. కొందరు హిందీ పండిట్ ట్రైనింగ్ చేసిన తర్వాత డిగ్రీ చేశారని మరియు ఒక సంవత్సర కాలంలో చేసినటువంటి విద్వాన్, భూషణ్, మధ్యమ, విశారద సర్టిఫికెట్ల అభ్యర్థులను ఎంపిక చేశారని,రెండు నెలల క్రితం జరిగిన గురుకుల పాఠశాలలో ఇలాంటి వారిపై అనర్హత వేటు వేస్తే, ఇక్కడ ఎలా ఎంపిక అవుతారని ప్రశ్నించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ సందర్భంలో డిఈఓ జగన్మోహన్ రెడ్డి కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోయారు. ఖమ్మం జిల్లాలో ఈ విధంగా ఎంపికైన ఏడుగురు హిందీ పండిట్లను కలెక్టర్ విచారణ చేసి తొలగించారని, జగిత్యాల జిల్లాలో కూడా విచారణ చేసి అర్హులైన తమకు న్యాయం చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ ను కోరారు.

## జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలో ప్రతిభ చాటుకున్న బుగ్గారం విద్య కుసుమాలు

బుగ్గారం ప్రభాత వార్త :

24నవంబర్ ఆదివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని వి రుపాక్షి గార్డెన్ లో నిర్వహించిన జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్2024 పోటిల్లో శ్రీ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు గోల్డ్, సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్ సాధించారు. గోల్డ్ మెడల్స్ విద్యార్థులు. నక్కశ్రీనాధ్, సాయి వర్మ, అజేయ్, విశ్వాక్, అంజన్ కుమార్, భరద్వాజ్, రిత్విక, క్రితిక, అశ్విత. విద్యార్థులు. సాధించారాని శ్రీ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ ద్పీ. నక్క రాజు గారు తెలిపారు.మరియు కిక్ బాక్సింగ్ కోచ్ మాస్టర్ మామిడిపెల్లి గణేష్, కిక్ బాక్సింగ్ చీప్ ఇన్స్ స్ట్రక్టర్ ప్రవీణ్ కుమార్, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామాంజనేయులు, మరియు విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

